PRGI Reg No -“APTEL/26/A1193
నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 166 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, గురువారం - 06 - ఆగష్టు - 2026 , వెల రూ.5/-

## రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

### - కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు

- దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్
- కూటమి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తీవ్ర ఆరోపణలు
- పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలో ఉన్న సున్నావడ్డీ, రైతు భరోసా పథకాలు రద్దు చేశారని విమర్శ
- ప్రభుత్వం సిండికేట్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తోందని జగన్ ధ్వజం



**నేటి శుభోదయ, తూర్పు గోదావరి :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం... 2

## అగ్రిగోల్డ్ వ్యవహారంపై కూటమి ప్రభుత్వ ఫోకస్..

### సమస్య పరిష్కారానికి డెడ్‌లైన్లు

- అగ్రిగోల్డ్ బాధితుల సమస్యపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- 6,000 ఎకరాలకు పైగా ఆస్తుల వేలానికి సీఐడీకి ఆదేశాలు
- ఆగస్టు 15లోగా ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశం
- 9 రాష్ట్రాల్లో బాండ్ల సేకరణకు ప్రత్యేక సెల్స్ ఏర్పాటు

**నేటి శుభోదయ, అమరావతి :** రాష్ట్రంలోని లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే ప్రక్రియను వేగవంతం చేశామని, వారికి తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని, ఇప్పటికే మూడుసార్లు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించామని తెలిపారు... 2



## విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..

- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు
- మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి
- ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి



**నేటి శుభోదయ, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ (VER) అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు. 'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో... 2

## వైఫల్యాలకు భయపడొద్దు..

### అమృత వర్సిటీ స్నాతకోత్సవంలో నారా లోకేశ్

- అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవం
- గౌరవ అతిథిగా మంత్రి నారా లోకేశ్... విద్యార్థులకు దిశానిర్దేశం
- భవిష్యత్ అవకాశాల కోసం ఏపీ విద్యారంగంలో సమూల మార్పులు
- యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని మంత్రి లోకేష్ ఆకాంక్ష
- వైఫల్యాలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
- యువత కలల సాకారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ



**నేటి శుభోదయ, అమరావతి :** ప్రపంచం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటం ఇంజనీరింగ్ వంటి నూతన సాంకేతికతలు సరికొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకునేలా సిద్ధం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విధానాన్ని సమూలంగా మారుస్తున్నా.... 2

## యూపీఐ చెల్లింపుల వ్యవస్థలో భారీ మార్పు..

UNIFIED PAYMENTS INTERFACE

- యూపీఐ లావాదేవీలపై ఛార్జీల విధింపునకు కేంద్రం కసరత్తు
- రూ.2,000కు మించిన చెల్లింపులపై రుసుము ప్రతిపాదన
- ఛార్జీల భారం వ్యాపారులపైనే, వినియోగదారులపై కాదు
- డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ బలోపేతమే లక్ష్యమంటున్న ప్రభుత్వం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి నాంది పలికిన యూపీఐ సేవలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రూ.2,000కు మించిన విలువైన యూపీఐ లావాదేవీలపై సర్వీస్ ఛార్జీలు (ఎండీఆర్) విధించేందుకు వీలు కల్పిస్తూ పార్లమెంటులో ఓ సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 'పేమెంట్ అండ్ ..... 2

## జగన్ పర్యటనలో భద్రతాలోపం వెనుక పెద్ద కుట్ర ఉంది : గుడివాడ అమర్నాథ్

- తూర్పుగోదావరి జిల్లాలో జగన్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై గుడివాడ ఆగ్రహం
- హెలిప్యాడ్ వద్దకు భారీగా జనం చేరుకున్నప్పటికీ పోలీసులు అదుపు చేయలేదని ఆరోపణ
- డీజీపీకి నాలుగు సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని వ్యాఖ్య



**నేటి శుభోదయ, తూర్పుగోదావరి :** తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా కల్పించిన భద్రతా ఏర్పాట్లపై ఆ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పోలీసు యంత్రాంగం వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. 'జడ్ ప్లస్' కేటగిరి భద్రత కల్పించాల్సిన మాజీ సీఎం హెలిప్యాడ్ వద్దకు భారీగా జనం చేరుకున్నప్పటికీ, వారిని అదుపు చేయడానికి కనీస భద్రతా సిబ్బంది లేకపోవడం కచ్చితంగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆరోపించారు. ఈ అంశంపై మాట్లాడేందుకు రాష్ట్ర డీజీపీకి తాను ఏకంగా నాలుగు సార్లు ఫోన్ చేసినా ఆయన స్పందించలేదని అమర్‌నాథ్ వెల్లడించారు. క్రితం రోజు సాయంత్రం వరకు ఉన్న పోలీసు బందోబస్తు ఉదయానికల్లా మాయమవడం వెనుక పెద్ద కుట్ర ఉందేమోనన్న అనుమానాలు వ్యక్తం చేశారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే ఆ నెపాన్ని జగన్‌పైనే తోసేసేందుకు యత్నిస్తున్నారని, చివరికి తమ పార్టీ యువ కార్యకర్తలే స్వయంగా భద్రతగా నిలబడి పర్యటనను సురక్షితంగా పూర్తి చేశారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేయాలని, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించాలనుకుంటే పోలీసు యూనిఫాం తీసేసి 'ఎల్లో డ్రెస్' వేసుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## దిగొచ్చిన మెటా..

### భారత్‌కు క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్

- భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పిన మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్
- డీప్‌ఫేక్‌లు, అభ్యంతరకర కంటెంట్ వ్యాప్తిపై చింతిస్తున్నట్లు వెల్లడి
- ప్రధాని మోదీ పోస్ట్ తొలగింపు వ్యవహారంలో కీలక పరిణామం
- తప్పులు జరిగాయని అంగీకారం, సేఫ్ హార్బర్ రక్షణపై కేంద్రం హెచ్చరిక
- ఢిల్లీలో ఐటీ కార్యదర్శితో మెటా ప్రతినిధుల ఉన్నత స్థాయి సమావేశం 2



## సాయికృష్ణ డెత్ కేసు

### - ముగిసిన సీఐ నాగరాజు సిట్ కస్టడీ

- సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో సీఐ నాగరాజు ఏడు రోజుల సిట్ కస్టడీ పూర్తి
- కీలక ప్రశ్నలపై విచారణలో నాగరాజు సహకరించలేదని సమాచారం
- నలుగురు కానిస్టేబుళ్లను ఐదు రోజుల కస్టడీకి కోర్టు అనుమతి
- సాయికృష్ణ అదృశ్యం, మృతదేహంపై కానిస్టేబుళ్లను విచారించనున్న సిట్
- విచారణ మొత్తం వీడియో రికార్డింగ్ చేయాలని కోర్టు స్పష్టమైన ఆదేశం



2

## దేశంలోనే తొలిసారి బీసీ రక్షణ చట్టం

### - రెండేళ్ల కసరత్తు ఫలించిందన్న మంత్రి అచ్చెన్నాయుడు

- గత వైసీపీ ప్రభుత్వం బీసీలను తీవ్ర ఇబ్బందులకు గురిచే-సిందన్న అచ్చెన్నాయుడు
- టీడీపీ ముందు నుంచీ బీసీలకు అండగా ఉందని వ్యాఖ్య
- బీసీ రిజర్వేషన్లను చంద్రబాబు 27 శాతానికి పెంచారన్న అచ్చెన్న

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** బీసీల సంక్షేమం, భద్రత కోసం దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో తీసుకువస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఈ చట్ట రూపకల్పన కోసం గత రెండేళ్లుగా సుదీర్ఘంగా కసరత్తు చేశామని తెలిపిన మంత్రి... 2019-24 మధ్యకాలంలో గత ప్రభుత్వం బలహీనవర్గాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, వారిపై జరిగిన వేధింపులను అరికట్టేందుకే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ చట్టాన్ని తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచీ బీసీలకు అండగా ఉందన్న అచ్చెన్నాయుడు... నాడు ఎన్టీఆర్ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబు వాటిని 27 శాతానికి పెంచారని గుర్తుచేశారు. రాష్ట్ర జనాభాలో 70 శాతానికి పైగా ఉన్న బలహీనవర్గాల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన సబ్ కమిటీ... జిల్లాల వారీగా బీసీ సంఘాలు, ప్రజలతో మాట్లాడి సలహాలు స్వీకరిస్తుందని తెలిపారు. శాసనసభలో ఈ బిల్లును ఆమోదించే ముందు కేంద్ర జాతీయ బీసీ కమిషన్ అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని, సర్వహక్కులతో అత్యంత శక్తివంతమైన చట్టంగా దీనిని అమలులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.



# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..

**మొదటిపేజీ తరువాయి..** సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (VGF) స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

**- కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు**

**మొదటిపేజీ తరువాయి..** వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

## వైఫల్యాలకు భయపడొద్దు..

### అమృత వర్సిటీ స్నాతకోత్సవంలో నారా లోకేశ్

**మొదటిపేజీ తరువాయి..** మని స్పష్టం చేశారు. అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మంత్రి లోకేశ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువత కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలన్నదే మా లక్ష్యం. వారు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలి. ఇందుకోసం విశ్వవిద్యాలయాలను, పరిశ్రమలను మరింత దగ్గర చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, యువత నేర్చుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి, నాయకత్వం వహించడానికి అవకాశాలు కల్పిస్తున్నాం" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితమైన కాలంలో విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ఒక గొప్ప ఎకో సిస్టమ్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.

**వైఫల్యాలను చూసి భయపడొద్దు**

పట్టా పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "ఈరోజు మీ ప్రయాణానికి ముగింపు కాదు, ఒక కొత్త ప్రయాణానికి ఆరంభం కావాలి. వైఫల్యాన్ని చూసి ఎప్పుడూ భయపడకండి. వైఫల్యం అంటే మీరు సమర్థులు కాదని కాదు, ప్రయత్నించే ధైర్యం మీకుందని అర్థం. విజయం ఎప్పటికీ ప్రయత్నం విరమించని వారినే వరిస్తుంది. ప్రపంచంలో మార్పు తేగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి" అని పిలుపునిచ్చారు. ఈ డిగ్రీ కేవలం విద్యార్థులది మాత్రమే కాదని, వారి తల్లిదండ్రుల త్యాగాలు, కుటుంబ సభ్యుల మద్దతు, గురువుల మార్గనిర్దేశం కూడా ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు.

## దేవరపల్లిలో జగన్ పర్యటన.. శ్రుతిమించిన శ్రేణుల ఉత్సాహం!



**నేటి శుభోదయ, దేవరపల్లి :** తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లిలో వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలు ప్రదర్శించిన అతి ఉత్సాహం గందరగోళానికి దారితీసింది. తమ నాయకుడికి స్వాగతం పలికే క్రమంలో కొందరు కార్యకర్తలు విపరీత ధోరణులతో వ్యవహరించడం స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. స్థానికంగా ఉన్న ఓ దుకాణాన్ని కూడా ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, జగన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ దేవరపల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ల్యాండ్ అయిన వెంటనే, ఆయన్ను చూసేందుకు కార్యకర్తలు ఒక్కసారిగా దూసుకువచ్చారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం లెక్కచేయకుండా తోసుకురావడంతో తోపులాట చోటుచేసుకుంది. దీంతో బారికేడ్లు విరిగిపోయి, స్వల్పంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అంతేకాకుండా, దేవరపల్లి ప్రధాన రహదారులపై వైసీపీ కార్యకర్తలు బైక్‌లతో చేసిన హంగామా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. అనేకమంది యువకులు తమ బైక్‌ల సైలెన్సర్లను తొలగించి, భారీ శబ్దాలతో మితిమీరిన వేగంతో వాహనాలు నడిపారు. ప్రధాన కూడళ్ల వద్ద ప్రమాదకరంగా బైక్ విన్యాసాలు చేస్తూ హల్‌చల్ సృష్టించారు. ఈ పరిణామాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తమ అభిమాన నేతపై ఉన్న ఉత్సాహాన్ని ప్రదర్శించే క్రమంలో కార్యకర్తలు శ్రుతిమించడం విమర్శలకు తావిచ్చింది.

## అమరావతే ఏపీ ఆత్మగౌరవం.. జగన్ పాలనపై విరుచుకుపడ్డ హోంమంత్రి అనిత



**నేటి శుభోదయ, అమరావతి :** అమరావతి వేదికగా జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర హోంమంత్రి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల ఆత్మగౌరవం అమరావతిలోనే ప్రతిబింబిస్తున్నాయని మంత్రులు స్పష్టం చేశారు. ఈరోజు రాజధాని పనుల పురోగతిని దగ్గరుండి పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మూడు రాజధానుల పేరుతో సమయాన్ని వృథా చేస్తూ ప్రజలను మోసగించారని అనిత తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం రూపుదిద్దుకుంటున్న అద్భుతమైన నిర్మాణాలను ప్రజాప్రతినిధులతో పాటు సామాన్య ప్రజలంతా వచ్చి చూడాలని పిలుపునిచ్చారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజధాని నిర్మాణం కోసం తమ భూములను అందించిన రైతుల త్యాగాలు మరవలేనివని గుర్తుచేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో 'వాక్ టూ వర్క్' అనే వినూత్న కాన్సెప్ట్‌తో సెక్రటేరియట్, హెచ్‌ఓడీ భవనాలను నిర్మిస్తున్నారని, నివాస సముదాయాల నుంచి నడుచుకుంటూ వెళ్లి పనిచేసుకునేలా ఆధునిక వసతులతో ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు.

## అగ్రిగోల్డ్ వ్యవహారంపై కూటమి ప్రభుత్వ ఫోకస్..

### సమస్య పరిష్కారానికి డెడ్‌లైన్లు



**మొదటిపేజీ తరువాయి..** అగ్రిగోల్డ్ బాధితులు నిజమైన బాధితులని పేర్కొన్న మంత్రి, వారి సమస్య పరిష్కారానికి పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్‌కు సంబంధించి సుమారు 20,000 ఎకరాల భూములు ఉండగా, ఇందులో 6,000 ఎకరాలకు పైగా భూములు వెంటనే వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ వేలం ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని సీఐడీ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. చరాస్తుల విషయంలో కూడా పోలీసులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. అగ్రిగోల్డ్ సంస్థ తరపున సుమారు 5 లక్షల మంది ఏజెంట్లు పనిచేసి, దాదాపు రూ. 6,000 కోట్ల డిపాజిట్లు సేకరించారని, ఇందులో రూ. 3,000 కోట్లు ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. మొత్తం 18,57,290 మందికి ప్లాట్లు ఇస్తామన్న హామీతో ఈ డిపాజిట్లు సేకరించినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు పారదర్శకంగా అందుబాటులో ఉంచేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లో ఏజెంట్లు పనిచేసినందున, ఆయా రాష్ట్రాల్లో బాండ్ల సేకరణ కోసం పోలీసులతో ప్రత్యేక సెల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి మనోహర్ వివరించారు. సెప్టెంబర్ 15 నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఆగస్టు 11న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశం జరగనుందని, ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఆగస్టు 15 నాటికి ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వేలానికి సంబంధించిన విధివిధానాలను కూడా త్వరలోనే ఖరారు చేసి, దశలవారీగా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## యూపీఐ చెల్లింపుల వ్యవస్థలో భారీ మార్పు..

**మొదటిపేజీ తరువాయి..** సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007'కు ఈ సవరణను ప్రతిపాదించారు. అయితే, ఈ ప్రతిపాదనతో సామాన్య వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. వ్యక్తుల మధ్య జరిగే నగదు బదిలీలు (పీ2పీ), చిన్న వ్యాపారులకు చేసే రోజువారీ చెల్లింపులపై ఎలాంటి రుసుములు ఉండబోవని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త ఛార్జీలను వ్యాపారులే భరించాల్సి ఉంటుంది తప్ప, వినియోగదారులపై నేరుగా భారం మోపే అవకాశం లేదు. ఏడాదికి రూ.1.5 కోట్లకు పైగా టర్నోవర్ కలిగిన బడా వ్యాపార సంస్థలకు అందే రూ.2,000కు మించిన చెల్లింపులపై మాత్రమే 0.3 శాతం నుంచి 0.5 శాతం వరకు మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వర్తిస్తుంది. 2020 జనవరిలో యూపీఐ లావాదేవీలపై కేంద్రం 'జీరో ఎండీఆర్' విధానాన్ని అమలులోకి తెచ్చింది. దీనివల్ల బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్‌పే వంటి పేమెంట్ సంస్థలకు ఆదాయం పూర్తిగా నిలిచిపోయింది. నెట్‌వర్క్ నిర్వహణ, సాంకేతిక అభివృద్ధి, సైబర్ భద్రతకు అవసరమైన పెట్టుబడులు పెట్టడం వాటికి భారంగా మారింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో రూ.2,000 కు పైబడిన యూపీఐ లావాదేవీల వాటా సంఖ్యాపరంగా 4-5 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, విలువ పరంగా మాత్రం 65 శాతం వరకు ఉంది. అందువల్ల, పెద్ద వ్యాపారులపై ఈ నామమాత్రపు రుసుము విధిస్తే ఏటా రూ.5,000 కోట్ల ఆదాయం సమకూరి, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రస్తుతానికి ఇది పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు మాత్రమేనని, దీని అమలు తేదీ, తుది ఛార్జీల శాతంపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉందని అధికారులు తెలిపారు.

## దిగొచ్చిన మెటా.. భారత్‌కు క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్

**మొదటిపేజీ తరువాయి..**

ప్రముఖ సోషల్ మీడియా సంస్థ మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ భారత ప్రభుత్వానికి క్షమాపణలు తెలిపారు. ప్రధాని మోదీ వీడియో తొలగింపు, తమ ప్లాట్‌ఫామ్‌లపై చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తి చెందడంపై ఆయన చింతిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు, తమ ప్లాట్‌ఫామ్‌ల నిర్వహణలో జరిగిన లోపాలను కూడా అంగీకరిస్తూ ఆయన విచారం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు బుధవారం వెల్లడించాయి. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీకి చెందిన ఓ ఫేస్‌బుక్ పోస్ట్‌ను కొద్దిసేపు తొలగించడంపై పార్లమెంటరీ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ వివాదంపై చర్చించేందుకు మెటా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీలో ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా, అభ్యంతరకర, తప్పుడు కంటెంట్ వ్యాప్తిపై భారత ప్రభుత్వం లేవనెత్తిన ఆందోళనలను మెటా ప్రతినిధులు అంగీకరించారని, ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లపై జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. యూజర్లకు ఏ కంటెంట్ చేరాలనేది ప్లాట్‌ఫామ్‌లే ఎంపిక చేసి పంపిణీ చేస్తున్నప్పుడు, వాటిని కేవలం మధ్యవర్తులుగా పరిగణించలేమని భారత అధికారులు మెటాకు స్పష్టం చేసినట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఐటీ చట్టం కింద లభించే 'సేఫ్ హార్బర్' రక్షణ వర్తించదని తేల్చిచెప్పారు. కొన్ని రకాల కంటెంట్‌ను ప్రోత్సహించేందుకు (బూస్టింగ్) భారీగా డబ్బులు చెల్లించినట్లు మెటా అంగీకరించిందని, ఈ తప్పులకు విచారం వ్యక్తం చేసిందని కూడా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని మోదీ పోస్ట్ తొలగింపుపై మూడు రోజుల్లోగా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని పార్లమెంటరీ ప్యానెల్ మెటాను ఆదేశించింది. గడువులోగా స్పందించకపోతే మెటా 'సేఫ్ హార్బర్' రక్షణను కోల్పోతుందని ఐటీ మంత్రిత్వ శాఖ వర్గాలు హెచ్చరించాయి. ఈ పరిణామాల మధ్య మెటా ప్రతినిధులు ఐటీ కార్యదర్శితో భేటీ కావడం, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కూడా సమావేశం కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## సాయికృష్ణ డెత్ కేసు : ముగిసిన సీఐ నాగరాజు సిట్ కస్టడీ

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సాయికృష్ణ లాకప్ డెత్ కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సీఐ నాగరాజు ఏడు రోజుల సిట్ కస్టడీ బుధవారంతో ముగిసింది. మరోవైపు, ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు కానిస్టేబుళ్లను ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించేందుకు సిట్‌కు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. గత ఏడు రోజులుగా సిట్ అధికారులు సీఐ నాగరాజును విచారించారు. అయితే, సాయికృష్ణను ఎందుకంత క్రూరంగా హింసించారు, వ్యక్తిగత గొడవలు ఏమైనా ఉన్నాయా, మృతదేహం ఏమైంది? అనే కీలక ప్రశ్నలకు ఆయన నుంచి సరైన సమాధానాలు రాలేదని, చాలా వరకు విచారణకు సహకరించలేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. కస్టడీ గడువు ముగియడంతో, వైద్య పరీక్షల అనంతరం నాగరాజును అధికారులు తిరిగి కోర్టులో హాజరుపరచనున్నారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో భాగమైన హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నాని, సాంబయ్యతో పాటు కానిస్టేబుల్ బాబూరావును సిట్ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 5 నుంచి 9 వరకు ఐదు రోజుల పాటు వీరి విచారణ జరగనుంది. ప్రస్తుతం వేర్వేరు సబ్ జైళ్లలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వీరిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సాయికృష్ణ అదృశ్యం, మృతదేహాన్ని మాయం చేయడం వంటి అంశాలపై వీరి నుంచి కీలక సమాచారం రాబట్టడమే లక్ష్యంగా సిట్ దర్యాప్తు కొనసాగించనుంది.

# అక్రమ అరెస్ట్ లు ,కేసులకు కేరాఫ్ అడ్రస్ గా ఏపీ.

## - డిఎస్సి అక్రమాల నుండి డైవర్ట్ చేయడానికే ముస్తఫా అరెస్ట్వైసీపీ మైనార్టీ నేతల విమర్శలు.

**అనంతపురం ఆగస్టు 05 , నేటి శుభోదయ :** అక్రమ అరెస్ట్ లు అక్రమ కేసులకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్ గా మారిందని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైపుల్లా బేగ్ విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైపుల్లా బేగ్,మాజీ మేయర్ మహమ్మద్ వసీం తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మొఘల్ సైపుల్లా బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలను సరైన ఆధారాలు లేకుండానే అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే, మైనార్టీ నేత ముస్తఫా కు భాగస్వాముల మధ్య వ్యాపార లావాదేవీలలో విబేధాలకు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి గుజరాత్ కు వెళ్లి మరీ అరెస్ట్ చేయడం దుర్మార్గకరమన్నారు.రాష్ట్రంలో పోలీసులు టీడీపీ నేతలు చెప్పినట్లు నడుస్తున్నారని,రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం ఉందా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలకు వస్తున్న స్పందన చూసి కూటమి నేతలు వైసీపీ నేతలను బయపెట్టేందుకు అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు ఎవరూ బయపడరని, న్యాయబద్ధంగానే వాటిపై పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.మాజీ మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి 25 నెలల పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు బనాయించి అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు.పోలీసులు సైతం ప్రజలను రక్షించాల్సింది పోయి టీడీపీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్నారని ఆరోపించారు.ఎలాంటి నేర చరిత లేని మైనార్టీ సీనియర్ నేత ,మాజీ



ఎమ్మెల్యే ముస్తఫా వ్యాపారాన్ని రాజకీయానికి లింక్ పెట్టి అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారన్నారు.ముస్తఫా కుటుంబానికి రాష్ట్రంలోని మైనార్టీ లు అండగా ఉంటారని పేర్కొన్నారు.డిఎస్సి అక్రమాలకు బాధ్యత వహించి మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలన్న డిమాండ్ పెరుగుతున్న నేపద్యంలో దాని నుండి డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే ముస్తఫా ను అరెస్ట్ చేశారని ఆయన విమర్శించారు. మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి వేముల నదీమ్ మాట్లాడుతూ మచ్చలేని నాయకులు ముస్తఫాను కక్ష సాధింపులతో ముందుకు భాగంగా అరెస్ట్ చేశారన్నారు తొలి నుండి మైనార్టీలంతా వైసీపీ వెంట నడుస్తున్నారని దీనిని జీర్ణించుకోలేక మైనార్టీలను కూటమి నేతలు వేధిస్తున్నారన్నారు.మహిళా విభాగం నాయకురాలు ఖమర్ తాజ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ముస్తఫా అక్రమ అరెస్ట్ తో మైనార్టీల గొంతు నొక్కలేరని చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు మైనార్టీలంతా సిద్ధంగా ఉన్నారన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇషాక్. ,,మహబూబ్ బాషా,,ఏ1 రఫీ ,ఖాదర్,అబ్బాస్,కిషోర్ ,ఖమర్ తాజ్ ,అసిఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల విద్యాసంస్థల' అధినేత తిరుమల రావును పరామర్శించిన ప్రముఖులు..!





**కోరుకొండ, ఆగస్టు 05, నేటి శుభోదయ :** ప్రముఖ 'తిరుమల విద్య సంస్థల' అధినేత తిరుమల రావును, ఆయన కుటుంబ సభ్యులను వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు బుధవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నున్న తిరుమల రావు సోదరుడు నున్న సురేష్ ఆకస్మికంగా మృతచెందారు. కాగా రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు, విద్యాసంస్థల అధినేతలు రాజమండ్రి సమీపంలోని కాతేరు గ్రామం లో తిరుమల రావు స్వగృహానికి చేరుకుని తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. స్వర్గీయ నున్న సురేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, కోరుకొండ మాజీ ఎంపీటీసీ సభ్యులు కటకం చలం, కోరుకొండ మండలం జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు ఉల్లి కాశీ విశ్వనాథ్, వీరేశు, ముసిని శ్రీను, లక్ష్మీ రామకృష్ణ, వాతాడ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ ప్రార్థనా మందిరాల ప్రారంభోత్సవం

**నంద్యాల, ఆగస్టు 05 ,నేటి శుభోదయ :** నంద్యాల సిఎస్ఐ డైసిస్ బిషప్ డాక్టర్ సంతోష్ ప్రసన్న రావు నంద్యాల పీఠాధిపతి పూర్తియిన ప్రధమ వార్షికోత్సవ సంబురం స్థానిక హోలీ క్రాస్ కేథడ్రల్ చర్చిలో వైభవోపేతంగా జరిగింది . డైసీస్ పరిధిలోని నంద్యాల , కర్నూలు, ప్రకాశం, కడప, అనంతపురం, తెలంగాణ రాష్ట్ర జోగులాంబ గద్వాల జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మత గురువులు , విశ్వాసులు హాజరై బిషప్ సంతోష్ ప్రసన్న రావును గజమాలలు , శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలకు తమిళనాడు రాష్ట్ర సిఎస్ఐ కేంద్రమైన సినాడ్ మోడరేటర్ ప్రొఫెసర్ రూబీన్ మార్క్ సతీమణి ప్రిస్కిల్లా రూబిన్ మార్క్ , రాయలసీమ బిషప్ ఐజక్ వరప్రసాద్ రావు, ఉమెన్ ఫెలోషిప్ బాధ్యులు భారతి ముఖ్య అతిథులుగా హాజరై వార్షికోత్సవ సంబురాలలో నంద్యాల బిషప్ ను సత్కరించారు. ఈ సందర్భంగా మోడరేటర్మ ప్రిస్కిలా రూబెన్ మార్క్ మాట్లాడుతూ లోక రక్షకుడైన ఏసుప్రభు మనందరికీ ఎల్లప్పుడూ స్వాంతన అందిస్తున్నందువలన దేవుని పట్ల ఆరాధనతో మెలగాలని కోరారు. నంద్యాల బిషప్ డాక్టర్ సంతోష్ ప్రసన్న రావు మాట్లాడుతూ దేవుడిచ్చిన ఆధ్యాత్మిక బలంతో నంద్యాల డైసిస్ ను జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు జరిగే పరిచర్యలో మత గురువులు, విశ్వాసులు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నిరంతరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నంద్యాల డైసిస్ పరిధిలో ఆధ్యాత్మిక ప్రజా ఉపయోగ నిర్మాణాలను పూర్తి చేశామని , మిషన్ ఆస్పత్రిని



కార్పోరేట్ హంగులతో సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి కృషి జరుగుతుందన్నారు. మత గురువుల సంక్షేమానికి ప్రత్యేకంగా 50 లక్షల రూపాయలతో సంక్షేమ నిధి తో సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. విశ్వాసులందరూ ఆధ్యాత్మిక, సంక్షేమ కార్యక్రమాలలో తమ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.రాయలసీమ బిషప్ డాక్టర్ ఐజక్ వరప్రసాదరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అతి తక్కువ సమయంలో నంద్యాల డైసిస్ కు ఆధ్యాత్మిక, సంక్షేమ పథకాల అమలులో ఖ్యాతి పొందిందని వివరించారు. నంద్యాల బిషప్ సంతోష్ ప్రసన్న రావు సతీమణి బ్యూలా సంతోష్ ప్రసన్న రావు మాట్లాడుతూ మతగురువులు, విశ్వాసులు నంద్యాల డైసిస్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో నిత్యం సంపూర్ణ సహకారంతో భాగస్వాములు కావాలని కోరారు. మరో 14 సంవత్సరాల పాటు నంద్యాల డైసిస్ ను దేశంలోనే అగ్ర



స్థానంలో నిలపడానికి వెన్నుదన్నుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డైసిస్ ఎగ్జిక్యూటివ్ బాధ్యులు రాజేంద్ర బాబు, ప్రభుదాస్, డాక్టర్ నందం ఇసాక్, ఎం స్టీవెన్, బండి సామెల్, 85 ఫాస్ట్రేట్ లోని 102 మంది పాస్టర్లు, మిషనరీలు, సువార్తికులు, బైబిల్ అమ్మగార్లు తో పాటు పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.పురం జిల్లాకు మెరుగైన రైల్వే సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన డీఆర్వో పునర్నియామకం

## - స్పెన్షన్ ఎత్తివేసిన ప్రభుత్వం

**అమరావతి, ఆగస్టు 6, నేటి శుభోదయ :** పల్నాడు జిల్లా రెవెన్యూఅధికారిగా నరసరావుపేటలో పనిచేస్తున్న కాలంలో ఏసీబీ దాడిలో పట్టుబడిన ఏకా మురళిపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది జనవరి 24న లంచం డిమాండ్ చేసి.. తీసుకున్న ఆరోపణలతో ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసింది. ఆయనను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ తరలించడంతో ప్రభుత్వం సస్పెండ్ చేసింది. సస్పెండ్ అయిన అధికారులపై ఉన్న కేసులను జులై 22న సమీక్షించిన కమిటీ ఏకా మురళిని విధుల్లోకి తీసుకోవాలని



ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ ఆయన సస్పెన్షన్ రద్దు చేసి పునర్నియామకం చేసింది. ఆయనపై కొనసాగుతున్న క్రిమి నల్, శాఖాపరమైన విచారణకు ఎలాంటి ఆటంకం కాబోదని స్పష్టం చేసింది. ఆయనను సుదూర ప్రాంతాల్లో అప్రాధాన్య పోస్టుల్లో నియమించాలని ప్రభుత్వం ఆదేశించింది. తదుపరి పోస్టింగ్ కోసం సాధారణ పరిపాలన విభాగం ఎదుట హాజరుకావాలని తెలిపింది

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంత పురం బ్యూరో ఆగస్టు 05, నేటి శుభోదయ :** అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యల పరిష్కారం, ప్రయాణికులకు మెరుగైన రైల్వే సౌకర్యాల కల్పన, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త రైళ్ల మంజూరు, రైళ్ల నిలుపుదలలు, రైల్వే హాల్ట్‌లు, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం తదితర అంశాలపై అనంతపురం



పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. అదే విధంగా గుంతకల్లు బళ్లారి మధ్యలో మూడు మరియు నాలుగు వరుసల ట్రాక్ నిర్మాణానికి 3500 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారికి, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమణ్ణ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న పలు రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ, అనంతపురము, కల్లూరు, గుత్తి, రాయలచెరువు మరియు రాయదుర్గం స్టేషన్ లలో పలు రైళ్ల నిలుపుదల, కొత్త రైలు సర్వీసుల ప్రారంభం, రైళ్ల సమయాల సవరణ, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి వంటి అంశాలను సమగ్రంగా వివరించారు.గత పది సంవత్సరాలు గా రోజు విడిచి రోజులో వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తున్న కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17211/17212) రైలును ప్రతిరోజూ నడపాలని కోరారు.మచిలీపట్నం–యశ్వంత్‌పూర్ మార్గంలో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యులు, ముఖ్యంగా అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వివరించారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రైలును రోజువారీ సర్వీసుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఉదయంవేళలో గుంతకల్లు–బెంగళూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించాలని కోరారు.విజయవాడ–బెంగళూరు, వందేభారత్ ఎక్స్ ప్రెస్ మరియు విశాఖపట్నం–బెంగళూరు వందే భారత్ స్లీపర్ రైళ్లను అనంతపురం మీదుగా ప్రతిరోజూ నడపాలని ఆయా పార్లమెంట్ పరిధిలోని టీడీపీ ఎంపీలందరూ ఎంపీ అంబికా గారితో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరారు.దీనిపై కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ సానుకులంగా స్పందించి, అక్టోబర్ నెల నుంచి విశాఖపట్నం–బెంగళూరు వందే భారత్ స్లీపర్ రైలును నడపడానికి సుముఖత వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న రైళ్లలో అధిక రద్దీ కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రైలు సేవలు అవసరమని, ఈ రైళ్లు ప్రారంభమైతే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడంతో పాటు ఆంధ్రప్రదేశ్–కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆర్థిక, పారిశ్రామిక, విద్యా, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ప్రత్యేకంగా మంత్రి గారికి ఎంపీ అంబికా వివరించారు.ఎంపీ సమర్పించిన వినతిపత్రాన్ని సానుకూలంగా స్వీకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలను రైల్వే బోర్డు అధికారులతో సమీక్షించి, సాధ్యమైన మేరకు సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతపురం జిల్లాకు మెరుగైన రైల్వే సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# ఏపీలో డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్..

## -వడ్డీ రేటు తగ్గింపు



**విశాఖపట్నం, ఆగస్టు : 05, నేటి శుభోదయ :** ఏపీలో డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గ్రామీణ బ్యాంకుల్లో తీసుకున్న రుణాలపై జులై నుంచి సర్వీస్ ఛార్జీలను పూర్తిగా తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. రూ.5 లక్షలు దాటిన రుణాలపై వడ్డీ రేటు 13 నుంచి 12% తగించింది. కాగా, ఈ రుణాలు తీసుకునే సమయంలో ప్రాసెసింగ్, డాక్యుమెంటేషన్ ఛార్జీల పేరుతో బ్యాంకులు 2.5% వసూలు చేస్తాయి.

## నేడు కోరుకొండలో 'కంబాల' బంగారు వరలక్ష్మి కానుక -4 లక్కీడ్రా కార్యక్రమం...!

- రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు..



**కోరుకొండ, నేటి శుభోదయ: ఆగస్టు 05:** బంగారు వరలక్ష్మి కానుక-4 లక్కీ డ్రా కార్యక్రమం ఈ నెల 6వ తేదీన కోరుకొండ గ్రామం సుబ్రహ్మణ్యస్వామి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో గత మూడు సంవత్సరాలు నుంచి బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కనుక -4 శ్రీకారం చుట్టామన్నారు. ఈ నెల 6వ తేదీన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు కోరుకొండ గ్రామానికి సంబంధించి లక్కీడ్రా కార్యక్రమం నిర్వహించి, గెలుపొందిన మహిళామూర్తులకు వరలక్ష్మి రూపులను ఉచితంగా అందజేస్తామన్నారు. 7, 8 తేదీల్లో కోరుకొండ మండలం గ్రామాలకు లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరంలో శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతం చేసుకొనే మహిళల కోసం ఈ బంగారు వరలక్ష్మి కానుకను మహిళల ముందుకు తీసుకువచ్చానని వెల్లడించారు. ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం కావడంతో ఈ ఏడాది కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ఈ బంగారు వరలక్ష్మి లక్కీ డ్రాలో కులమతాలకు అతీతంగా ముస్లిం, క్రిస్టియన్లకు బంగారు రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఏడాది లక్కీ డ్రాలో గెలవక పోయిన కూడ కొంత మంది ముస్లిం మహిళలకు బంగారు వరలక్ష్మి రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

- అప్రమత్తతే లక్ష్యంగా గుడివాడ అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్‌లు






**గుడివాడ, ఆగస్టు 05, నేటి శుభోదయ :** విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించిన తమతో పాటు ఇతరుల ప్రాణాలను సైతం రక్షించేలా ఉండాలని గుడివాడ అగ్నిమాపక కేంద్ర అధికారి అన్నారు. బుధవారం నాలుగు ప్రైవేట్ పాఠశాలల్లో అగ్ని భద్రత అవగాహన కార్యక్రమాలు, మాక్‌డ్రిల్‌లు నిర్వహించారు. బియాంచి ఇంగ్లీష్ మీడియం & తెలుగు మీడియం హై స్కూల్ , త్రివేణి ఇ .ఎం . హై స్కూల్ , షైనింగ్ స్టార్ ప్రైమరీ & హై స్కూల్ , మాంటిసోరి హై స్కూల్ , గుడివాడలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్నిప్రమాదాలకు దారితీసే కారణాలు, వాటిని నివారించే మార్గాలు, విద్యుత్ భద్రత, గ్యాస్ లీకేజీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర నిష్క్రమణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగం, ఎల్. పి. జి. గ్యాస్ సిలిండర్ అగ్ని ప్రమాద నియంత్రణ, ప్రథమ చికిత్స, గాయపడిన వారిని సురక్షితంగా తరలించే పద్ధతులు, జీవరక్షక పరికరాల వినియోగం తదితర అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ మాక్‌డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా సరైన నిర్ణయం తీసుకోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అగ్ని భద్రతకు సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఉపాధ్యాయులు కూడా ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యాన్ని, క్రమశిక్షణను, అప్రమత్తతను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గుడివాడ అగ్నిమాపక శాఖ అధికారులు మాట్లాడుతూ, "ప్రమాదాన్ని ముందే గుర్తించి నివారించడమే నిజమైన భద్రత. ప్రతి విద్యార్థి అగ్ని భద్రత రాయబారిగా మారి తన కుటుంబానికి, సమాజానికి అవగాహన కల్పించాలి" అని సూచించారు. ప్రజల్లో అగ్ని భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## డీఎస్సీ అక్రమాలపై పోరాటం ఉధృతం చేయాలి

- రేపటి నుంచి రాప్తాడు నియోజకవర్గస్థాయిలో రిలే నిరాహార దీక్షలు..
- ఎస్కేయూ ముఖ ద్వారం వద్ద నాలుగు రోజుల పాటు దీక్షలు..
- రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయండి.
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు



**అనంత పురం బ్యూరో ఆగస్టు 05, నేటి శుభోదయ :** డీఎస్సీ-2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై న్యాయ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని, బాధిత నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగబోదని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి ఈ నెల 9వ తేదీ వరకు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్కేయూ) ప్రధాన ద్వారం పక్కన నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి రిలే నిరాహార దీక్షలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.డీఎస్సీ-2025 నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలు, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మెరిట్ సాధించిన అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, వారి ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని, ప్రతి నిరుద్యోగ యువకుడు, విద్యార్థి ఇందులో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు."దీక్షలకు ఏర్పాట్లు పూర్తి.."తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్కేయూ ప్రధాన ద్వారం సమీపంలోని దీక్షా స్థలాన్ని పరిశీలించారు. ప్రత్యేక టెంట్‌తో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం నుంచి ప్రారంభమయ్యే రిలే నిరాహార దీక్షలు ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనున్నాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత,నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేనకు ఆత్మీయ గ్రామం రావిపాడు : ఎమ్మెల్యే బొలిశెట్టి



**స్వర్ణ తాడేపల్లిగూడెం, రావిపాడు ఆగస్టు 05 , నేటి శుభోదయ :** జనసేన పార్టీకి రావిపాడు ఆత్మీయ గ్రామమని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జనసేన పార్టీని అపూర్వంగా ఆదరించిన ఈ గ్రామానికి ప్రత్యేకత ఉందని, జనసేనకు పుట్టినిల్లులాంటి గ్రామమని పేర్కొన్నారు.ఎన్నికల్లో జనసేన అభ్యర్థి లేకుండానే పార్టీకి మద్దతు తెలిపిన గ్రామమని గుర్తు చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం,పెంటపాడు మండలం,రావిపాడు గ్రామంలో రావిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ములగాల శివకేశవ ఆధ్వర్యంలో బుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం రావిపాడు సొసైటీ ఆవరణలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు.గ్రామంలోని అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేశామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిజాయితీతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పవన్ కళ్యాణ్ కృషితోకేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.రావిపాడు గ్రామంలో ప్రతి నెల సంక్షేమ పథకాల కింద రూ.20.73 లక్షల వరకు పెన్షన్లు అందుతున్నాయని వెల్లడించారు.యేసు బాబు కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద వెంకయ్య కాలువకు రూ.2.70లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన రేవును ప్రారంభించారు. సర్పంచ్ వీధి, వెంకటేశ్వర స్వామి గుడి వీధులలో సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామపంచాయతీకి స్వచ్ఛ రథాన్ని అందజేశారు.బెండ్ల పాలెం వద్ద కాలువ దాటడానికి వీలుగా జనసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బహూకరించిన బల్లకట్టు రాకపోకలకు అనువుగా నియమించిన రిటైనింగ్ వాల్, రేవులను పరిశీలించారు. విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారంగా గ్రామస్తుల అభ్యర్థన మేరకు విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సబ్ స్టేషన్ పూర్తయితే రావిపాడుతోపాటు మీన వల్లూరు, రామచంద్రపురం తదితర ఎనిమిది గ్రామాలకు లో వోల్టేజ్ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ఈ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కూటమి నాయకులకు సూచించారు.జగన్ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో రైతులకు సరైన సహాయం అందలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రైతులను ఎటువంటి సమస్య లేకుండా కాపాడుతుందన్నారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.వైసీపీ నేతలు ప్రజల చేత తిరస్కరించబడిన నాయకులని వ్యాఖ్యానించారు.వైసిపి నేతలకు డబ్బు దోచుకోవడం అలవాటైందని ఆరోపించారు.ప్రజల్లో లేని సమస్యలను సృష్టించి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అవినీతి లేని స్వచ్ఛమైన పాలన పాలనను అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అన్నగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంకల్ప దీక్ష విజయవంతం కోసం భారీ ర్యాలీ : కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్



**ప్రొద్దుటూరు,, ఆగస్టు 05, నేటి శుభోదయ :** పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రొద్దుటూరులో సంపూర్ణ ప్లాస్టిక్ నివారణకు పురపాలక సంఘం ద్వారా అన్ని చర్యలు చేపడుతున్నామని కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు సహకారం ఉంటే ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు సృష్టించడం కష్టమేమి కాదని, వచ్చే ఆగష్టు 15 నుంచి ప్లాస్టిక్ ను ప్రొద్దుటూరులో పూర్తిగా నిషేదించడానికి బ్లూ ప్రింట్ తయారు చేసామని అన్నారు. ప్లాస్టిక్ విక్రయాలపై వ్యాపారస్తులకు స్వీయ నియంత్రణ ఉండాలని, దుకాణాల్లో ప్లాస్టిక్ క్రయవిక్రయాలు, వినియోగం జరగకూడదని, జరిగితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని కమీషనర్ అన్నారు. ప్లాస్టిక్ నివారణకోసం, పర్యవేక్షనకు ఒక టాస్క్ ఫోర్స్ కూడా ఏర్పాటు చేయనున్నామని స్వచ్ఛ సంకల్ప దీక్షకు సహకరించని వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని కమీషనర్ అన్నారు. ప్రొద్దుటూరులో రోజుకి 18 నుంచి 20 టన్నుల ప్లాస్టిక్ చెత్తను తమ పారిశుధ్య కార్మికులు కలెక్ట్ చేస్తున్నారని, భారీస్థాయిలో ప్రజలకు, పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టిక్ నివారణకు వ్యాపార సంస్థలు సహకరించాలని కమీషనర్ కోరారు. దానిలో భాగంగా ఆగష్టు 06 తేదీన మెప్మా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నామని, శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనే ఈ కార్యక్రమం అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ నుంచి ప్రారంభమై మెయిన్ రోడు శివాలయం వరకు మెప్మా సిబ్బంది ర్యాలీగా వస్తారనీ అనంతరం మానవహారంగా ఏర్పటై ప్రజలను, వ్యాపారస్థులను ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందని కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. కార్యక్రమంలో మెప్మా సి ఎం ఎం మహాలక్ష్మి , శానిటేరీ సూపర్ వైజర్ నూర్ బాషా ఉన్నారు

# "డ్రగ్స్ వద్దు బ్రో" ఈగల్ పల్లెబాట అవగాహన కార్యక్రమం

**చింతూరు, ఆగష్టు 5, నేటి శుభోదయ :**
చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అను అవగాహన కార్యక్రమం ఐజిపి .ఆకే రవి కృష్ణ, ఎస్పీ ఆదేశాల మేరకు ఈగల్ పల్లె బాటలో భాగంగా పోలవరం జిల్లాలోని ఈగల్, తూర్పు గోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు ఆపరేషన్ చైతన్యం,ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ ఈగల్ ఆన్ ట్రైన్స్, సేఫ్ క్యాంపస్ జోన్, వజ్ర ప్రహార్, ఇతర ఈగల్ వర్క్స్ గురించి వివరించారు . డ్రగ్స్ దుర్వినియోగం గురించి, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, శారీరక, మానసిక ఆరోగ్యంపై వచ్చే ప్రభావం, నేరచరిత్రపై పడే ప్రభావాలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారమున్నా వారిని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారమివ్వాలని,ఇచ్చిన వారి వివరములను గోప్యంగా ఉంచుతా మన్నారు .ఈ కార్యక్రమంలో ఈగల్ పోలవరం జిల్లా ఇన్స్పెక్టర్ పివి.సూర్య



మోహన్ రావు,హెచ్.సి. మధు,వీరబాబు, వెంకటేష్ లు, కళాశాల ప్రిన్సిపాల్ కె. రమేష్ బాబు,అధ్యాపకులు భరత్, గణేష్, దుర్గా ప్రసాద్,భూలక్ష్మి , అప్పల నాయుడు, సుశీల, రాము,శివ, చంద్రశేఖర్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దూర విద్యా అవకాశాలను వినియోగించుకోండి

**పులిచెర్ల, ఆగష్టు 5,నేటి శుభోదయ :**
2026–27 విద్యా సంవత్సరానికి దూర విద్య ప్రవేశాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పులిచెర్ల మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పోకల తాతయ్య సూచించారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్,తదితర కోర్సులను దూర విద్య ద్వారా పూర్తి చేసుకుని ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చుకోవచ్చన్నారు. ప్రభుత్వం గుర్తించిన విద్యాసంస్థల్లోనే ప్రవేశాలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**చింతూరు, ఆగష్టు 6నేటి శుభోదయ :**
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని చింతూరు సిఐ గోపాలకృష్ణ అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్ నడప రాదని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించడకూడదని పేర్కొన్నారు. వాహనానికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. మహిళల భద్రత గూర్చిసి ఐ కన్నప్ప రాజు, ఎస్ఐ లతాశ్రీ మాట్లాడుతూ. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని . మహిళల భద్రత గూర్చి అవగాహన సదస్సును చింతూరు సంత మార్కెట్ లో నిర్వహించారు.పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,ఎ ఎస్పీ హేమంత్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహిళలను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేశామని



మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని, అలాంటి అరెస్టులు ఏమి ఉండవని, ఆ విధమైన కాల్స్ వస్తే వెంటనే తమకు తెలపాలన్నారు . మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ మొబైల్ వాడకం పెరిగిన తర్వాత మహిళలను లొంగదీసుకోవటానికి, అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని వారిపట్ల అప్రమత్తమై పోలీసులకు 112, శక్తి యాప్ ద్వారా వెంటనే సమాచారం ఇచ్చి తమను తాము రక్షించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుస్తక ప్రదర్శనకు రచయితల నుంచి పుస్తకాలు ఆహ్వానం

**ఒంగోలు, ఆగష్టు 5, నేటి శుభోదయ :**
ఒంగోలు నగరపాలక సంస్థకు త్వరలో నిర్వహించే 150 సంవత్సరాల వేడుకలలో భాగంగా ఒంగోలు రచయితలు ముద్రించిన పుస్తకాలతో ఏర్పాటు చేసే బుక్ ఎగ్జిబిషన్ కు ప్రకాశంజిల్లా రచయితల సంఘం పూర్వాధ్యక్షుడు బి.హనుమారెడ్డి రచించిన గ్రంథాలతో పాటు సంఘం స్వర్ణోత్సవాల సందర్భంగా ముద్రించిన తెలుగు లోగిలి గ్రంథాన్ని మాజీ మున్సిపల్ కమిషనర్, 150 సంవత్సరాల ఉత్సవాల కమిటీ ప్రత్యేక అధికారి సంక్రాంతి వెంకటకృష్ణకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యత్తప్ప కొండారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు, ఉన్నం జ్యోతివాసు, న్యాయవాదులు సివి రామకృష్ణారావు, అన్నం వెంకటేశ్వర్లు, పివన్ మల్లికార్జున్ రెడ్డి, జి.రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఒంగోలు రచయితలు తాము రచించిన పుస్తకాలను ఎగ్జిబిషన్ లో ప్రదర్శన కోసం ఒంగోలు



నగర పాలక సంస్థ మేనేజర్ పి. శ్రీహరికి అందజేయవలసిందిగా కోరారు. పూర్తి వివరాలకు 9849907254 ని సంప్రదించవలసినదిగా కోరారు

# సారె తో వచ్చిన మహిళా భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి

**విజయవాడ, ఆగష్టు 5 నేటి శుభోదయ :**
శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రి పై ఆషాఢ సారె 22వ రోజు బుధవారం శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో మహిళా భక్తుల రద్దీ విశేషంగా పెరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 44 సారె బృందాలు రాగా, 18904 మంది భక్తులు సారె ను సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కాలనీల నుండి మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసారు.సారె బృందాలకు ఉచిత దర్శనంతో పాటు, వేద పండితులు వేదాశీర్వచనం అందజేసారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ సారె బృందాలతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వరకు సారె భక్తుల రద్దీతో ఇంద్రకీలాద్రి కీటకిట లాడింది.



# పగలే వెన్నెల..
## -పగలూ వెలుగుతున్న వీధి దీపాలు

**పులిచెర్ల, ఆగస్టు 05, నేటి శుభోదయ :**
చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కొమ్మిరెడ్డిగారిపల్లిలో బస్టాండ్ కూడలి నుంచి నాయుడివీధి వరకు ఏర్పాటు చేసిన వీధి దీపాలు పగటి వేళల్లోనూ వెలుగుతుండడంతో విద్యుత్ వృథా అవుతోంది. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ ఆదా కోసం వీధి దీపాలకు డీబీ స్విచ్ ఏర్పాటు చేసి, అవసరమైన సమయాల్లో మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వరికపూడిశెల నిర్మాణమే జీవితాశయం..!

- లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు పునర్జీవం..!
- ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే దిశానిర్ధేశం..!



**వెల్దుర్తి, ఆగస్టు 5, నేటి శుభోదయ :** దశాబ్దాల కల వరికపూడిశెల నిర్మాణం తన జీవితాశయమని, అన్నీ అనుమతులతో వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేజర్,మైనర్ ఇరిగేషన్, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్, లిఫ్ట్ ఇరిగేషన్ శాఖల నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మేజర్, మైనర్ పంట కాలువల పనితీరు, మరమత్తులు,చెరువు కట్టలు, వాగుల పరిరక్షణ, చెరువుల్లో నీటిని నింపడం, NSP ఆయకట్టు పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలు, లిప్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనితీరు వంటి పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణను అటకెక్కించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బుగ్గవాగు రిజర్వాయర్ ప్రాజెక్టు 4 గేట్ల మరమత్తులకు నిధులు కేటాయించి, రూ. 1.40 కోట్లతో కొత్తగా క్రస్టు గేట్లను ఏర్పాటు చేశామన్నారు. మరో 2 గేట్ల ఏర్పాటుకు టెండర్లు ముగిసాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సాగినీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, నిర్వహణ బాధ్యతలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని చెప్పారు. రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు వేగం పుంజుకుంటున్నాయని తెలిపారు.

**లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు పునర్జీవం..!**
నియోజకవర్గ పరిధిలోని 7 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం పునర్జీవం పోసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. అనువు, కొప్పునూరు, నారాయణరెడ్డి పురం, ఏకోనాం పేట,తాళ్లపల్లి, పేటసన్నెగండ్ల, జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పట్టాలెక్కించి, రైతాంగానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రూ.7 కోట్ల నిధులతో ఆ ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. రూ. 77 కోట్ల నిధులతో దశాబ్ద కాలం పాటు ఆ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ బాధ్యతలను తీసుకోనున్నట్లు చెప్పారు. దీనిపై ఇప్పటికే ప్రతిపాదనలను తయారు చేసి ప్రభుత్వానికి అందజేశామని పేర్కొన్నారు. రూ. 17 కోట్లతో మరోవైపు ధర్మవరం లిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. అలానే చెరువుల అభివృద్ధికి రూ. 4.60 కోట్లతో మరమత్తు పనులకు శ్రీకరం చుట్టనున్నామని తెలిపారు.

**వర్షాబావ పరిస్థితిని అధిగమించేలా చర్యలు..!**
ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన ఎల్నినో పరిస్థితిని అధిగమించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. ఎగువ కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరద నీటిని చెరువులు, కుంటలు నింపుకొని సాగు,తాగునీటి అవసరాలు తీరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఎన్ఎస్పి కుడి కాలువ ఆయకట్టు రైతులకు సాగునీటి సంరక్షణ పై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికీ తాగునీటి అవసరాల కోసం కూటమి ప్రభుత్వం 1.865 టీఎంసీల సాగర్ జలాలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. ఆరుదల పంటల వైపు రైతులు అడుగులు వేయాలని, ప్రతి నీటి బొట్టు ను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..!

**-టిడిపి యువ నాయకులు గౌతమ్ జూలకంటి**



**మాచర్ల , ఆగస్టు 5, నేటి శుభోదయ :** ప్రతి ఇంటికీ సంక్షేమం, అన్నీ ప్రాంతాలకు అభివృద్ధి అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు టిడిపి యువ నాయకులు గౌతమ్ జూలకంటి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక 18వ వార్డు నందు కూటమి పార్టీల శ్రేణులు నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం.., ప్రతి ఇంటికీ జూలకంటి ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో జరిగిన మంచిని వివరించారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్న సంక్షేమాన్ని వివరించే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, సీనియర్ నాయకులు బ్యాంగా రమణ, యూనిట్ ఇంచార్జ్ మాచర్ల వాసు, మహిళా నాయకురాలు కందే పార్వతి, బూత్ ఇంచార్జ్ కొమెర ఈశ్వర్,మంజుల అంజి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి



**చింతూరు, ఆగస్టు 05 నేటి శుభోదయ :** చింతూరు మండలం లోని చిడుమూరు గ్రామం చివర భద్రాచలం నుండి జగదల్పూర్ వెళ్ళు హోండా గ్రాండ్ ఐటెం కారు అతివేగంతో ఎదురుగా వస్తున్న బైకును ఢీకొనడంతో బైక్ పై ప్రయాణించే వ్యక్తిమృతి చెందాడు. చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ కథనం ప్రకారం ఒరిస్సా రాష్ట్రం ఎంవీ 79 గ్రామానికి చెందిన అమల్ విశ్వాస్(40) అనే వ్యక్తి భార్యతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో అమల్ విశ్వాస్ బలమైన గాయాలైనాయని . తొలుత చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సలు చేసి మెరుగైన చికిత్స కోసం భద్రాచలం 108 వాహనంలో తరలిస్తుండగా, భద్రాచలం– చింతూరు మధ్య అమన్ విశ్వాస్ మృతి చెందాడన్నారు .ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. చాలామంది నేషనల్ హైవేస్ లో అతి వేగంగా వెళ్లి వేగాన్ని అదుపు చేయలేక ప్రమాదాలు జరుగుతున్న కారణంగా నిర్దిష్ట వేగంతో జాగ్రత్తగా నడవాలని, యస్ పి,ఎ యస్ పి, సి ఐ, యస్ ఐ ,పోలీసు సిబ్బంది సూచిస్తున్నారు.

## నాయి బ్రాహ్మణులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తాం

**- పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్**



**పామర్రు, ఆగస్టు 5, నేటి శుభోదయ :** నాయి బ్రాహ్మణులకు భవిష్యత్తులో సముచిత స్థానం ఉంటుందని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. బుధవారం వైఎస్ఆర్సిపి జిల్లా నాయి బ్రాహ్మణ విభాగం అధ్యక్షులు రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు తదితరులు మాజీ ఎమ్మెల్యే ను పామర్రు కార్యాలయంలో కలిశారు. నాయి బ్రాహ్మణ సమస్యలు మాజీ ఎమ్మెల్యే కి వివరించారు. రాబోయే స్థానిక సంస్థల్లో తమ వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రముఖ స్థానం కల్పిస్తామని చెప్పారు. వచ్చే 2029 ఎన్నికల్లో వైస్సార్సీపీ అధికారంలో తీసుకురావడం కోసం అందరం కలిసి కృషి చేద్దామని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ జిల్లా నాయి బ్రాహ్మణ విభాగం అధ్యక్షులు రావులకొల్లు వెంకట మల్లేశ్వర రావుని ఘనంగా సన్మానించి సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే కైలే అనీల్ కుమార్ ను నాయి బ్రాహ్మణనాయకులు సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు, బైరవపు దుర్గాప్రసాద్,ప్రాకర్ల సాంబశివరావు, కోరుమిల్లి నాగ మురళి, కలవగుంట శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీనివాస్, గుడివాడ,పామర్రు తదితర ప్రాంతాల నాయి బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిలో జూలకంటి నాగిరెడ్డి మార్క్..!

- విజ్ఞాన జ్యోతికి వంద సంవత్సరాలు పూర్తి..!
- తుమ్మకోట పాఠశాల శతాబ్ది వేడుకల్లో జూలకంటి..!



**రెంటచింతల, ఆగస్టు 5, నేటి శుభోదయ :** వెనుకబడి పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి తనదైన మార్క్ వేసుకున్న మహనీయులు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జూలకంటి నాగిరెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గుర్తు చేశారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మకోట గ్రామంలోని ఎంపీపీ స్కూల్ శతాబ్ది వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యేను గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వందేళ్ల క్రితమే గ్రామంలో విజ్ఞాన జ్యోతులు వెలిగాయని, ఎందరినో తీర్చిన ఈ ప్రభుత్వ పాఠశాల నియోజకవర్గానికే ఆదర్శమన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తున్నోందని, దార్శనికులైన ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యకు, సాంకేతికతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మాచర్ల నియోజకవర్గంలో విద్యా వ్యాప్తికి, విద్యాలయాల అభివృద్ధికి తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డి చేసిన కృషి తనకెంతో గర్వకారణమని కొనియాడారు. ఈ పాఠశాల లోనే 50 ఏళ్ల క్రితం నాగిరెడ్డి చేపట్టిన పాఠశాల భవన నిర్మాణం నేటికీ చెక్కుచెదరలేదని, వంద సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా తాను హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి నేటికీ పాటుపడుతున్న గ్రామస్తులకు, పూర్వ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోట్ల నరసింహారావు, నరాల అంకారావు, గొంటు సుమంత్ రెడ్డి, అల్లం బ్రహ్మారెడ్డి, రామకృష్ణ, మందలపు హనిమిరెడ్డి, పోట్ల సతీష్, లింగా మాధవరావు, బ్రహ్మయ్య యాదవ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో రుణమాఫీకి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నం



**గుడివాడ,ఆగస్టు 5, నేటి శుభోదయ :** వైసిపి ఐదేళ్ల పాలనలో కనీస మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయకుండానే ఎన్నికల ముందు లబ్దిదారులకు ప్లాట్లు ఇచ్చి వదిలేశారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.ఇచ్చిన ప్లాట్లను మున్సిపాలిటీకి అప్పగించకపోవడంతో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలతో దారుణ పరిస్థితిలో ఉందని, అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను గాడిలో పెట్టాం. నీటి వ్యవస్థలు ఏర్పాటు చేశామని, మున్సిపాలిటీ అధీనంలో లేకపోయినా యంత్రాంగంతో సమస్యలు పరిష్కరిస్తున్నామని,సొంత నిధులతో వాటర్ ప్లాంట్ పెట్టానన్నారు.. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని, లబ్దిదారులకు ఇచ్చిన హామీ నాకు గుర్తుంది. రుణమాఫీపై వెనకడుగు వేయడం లేదన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో రుణమాఫీ చేసేందుకు ప్రయత్నిస్తున్నానని,ఆ ప్రయత్నంలో సక్సెస్ అవుతానన్న నమ్మకం ఉంది. నేనేమీ టాటా, బిర్లా కాదు సొంత డబ్బుతో రుణాలు కట్టడానికి... అని మీడియా ప్రతినిధుల ప్రశ్నకు ఎమ్మెల్యే సమాధానమిచ్చారు. కానీ ప్రభుత్వాల ద్వారా మాఫీ చేయిస్తానని, ఈలోపు కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం వాయిదాలు ఆపమని ప్రలోభ పెడుతున్నారని అన్నారు.ఎవరు ఏం చెప్పినా ప్రతినెలా బ్యాంకు వాయిదాలు తప్పకుండా చెల్లించండి. రేపు రుణమాఫీ వచ్చినప్పుడు మీ అకౌంట్ డిఫాల్ట్ అయితే అర్హత కోల్పోతారని,రాజకీయ ప్రయోజనాల కోసం కాలనీలో అరాచకాలకు పాల్పడితే సహించేది లేదని,ప్రజలకు సహాయంగా పనిచేయాలని కూటమి నేతలకు చెబుతున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా పరిష్కరించాం, మరిన్ని చేస్తామని, ఆర్థిక పరమైనవి కొంత ఆలస్యం అవుతుంది, లబ్ధిదారులు అర్థం చేసుకోవాలని కోరారు.

## చైత్రదీపిక కు అభినందనలుతెలిపిన వియంసి కమిషనర్

**-ఎచ్.ఎం. ధ్యానచంద్ర**



**విజయవాడ, ఆగస్టు 5, నేటి శుభోదయ :** అంతర్జాతీయ ఐస్ మరియు రోలర్ స్కేటర్ పెదిరెడ్ల చైత్ర దీపిక వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రను బుధ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో కలిసిన ఆమెను కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ చైత్ర దీపిక భారతదేశం తరపున థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ నగరంలో 2026 జూలై 19 నుండి 25 వరకు నిర్వహించిన ఇంటర్నేషనల్ స్కేటింగ్ యూనియన్ (ISU) సింక్రో9 డెవలప్‌మెంట్ క్యాంప్‌లో విజయవంతంగా పాల్గొని, ISU సర్టిఫికేషన్ను సాధించటం అభి నందనీయమన్నారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆమె అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి శిబిరంలో పాల్గొన్నట్లు అధికారికంగా ధృవీకరించబడింది.ప్రపంచంలోని పలు దేశాల నుంచి ఎంపికైన ప్రతిభావంతులైన యువ స్కేటర్లకు ఈ శిక్షణా శిబిరంలో అంతర్జాతీయ స్థాయి కోచ్‌లు, సాంకేతిక నిపుణులు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ ప్రతిష్ఠాత్మక శిబిరానికి ఎంపిక కావడం, విజయవంతంగా పూర్తి చేయడం చైత్ర దీపిక ప్రతిభకు, కృషికి, అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధిస్తున్న గుర్తింపుకు నిదర్శనం. ఈ అంతర్జాతీయ సర్టిఫికేషన్ ఆమె క్రీడా జీవితంలో మరో విశిష్ట మైలురాయిగా నిలిచింది. భవిష్యత్తులో జరగనున్న అంతర్జాతీయ ఐస్ స్కేటింగ్ పోటీలకు, ముఖ్యంగా ISU ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి పోటీలకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో ఇప్పటికే పలు పతకాలు సాధించి భారతదేశానికి గౌరవం తీసుకువచ్చిన చైత్ర దీపిక, ఈ తాజా ISU సర్టిఫికేషన్‌తో మరో అరుదైన విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఆమె ఈ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఆమెకు అండగా నిలిచిన టీం ఇండియా రోలర్ స్కేటింగ్ కోచ్‌లు అనూప్ కుమార్ యమా, పి. సత్యనారాయణ, ఫిట్‌నెస్ కోచ్ రామ్మోహన్, స్నేహితులు, ప్రవాసాంధ్రులు, అభిమానులు, చైత్రదీపికకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చట్టం'తో బీసీలకు రక్షణ




**విజయవాడ, ఆగస్టు 05, నేటి శుభోదయ :**
బీసీ రక్షణ చట్టంతో వెనుబడిన వర్గాలు గౌరవ ప్రదంగా సామాజిక జీవనం కొనసాగించేలా రక్షణ కల్పిస్తున్నామని, కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠినంగా శిక్షించేలా చట్టం రూపొందిస్తున్నామని మంత్రులు ఎస్.సవిత, అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ చట్టంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల అభిప్రాయాలు తీసుకున్నామని, త్వరలో జిల్లా స్థాయిలోనూ బీసీ సంఘాల ప్రతినిధుల నుంచి సలహాలు తీసుకుంటామని తెలిపారు. బీసీ ముసాయిదా రక్షణ చట్టం జాతీయ బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళతామని, అక్కడ అనుమతి రాగానే అసెంబ్లీలో ఆమోదానికి ప్రవేశపెడతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా బీసీ రక్షణ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విజయవాడలోని ఓ హోటల్ లో బీసీ ముసాయిదా రక్షణ చట్టంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో బుధవారం కీలక సమావేశం జరిగింది. సమావేశ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు మాట్లాడారు. ముందుగా మంత్రి సవిత సవిత మాట్లాడుతూ, ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు బీసీ రక్షణ చట్టాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. బీసీలను వేధించినా, జాతి, కుల వృత్తుల పేరుతో దూషించినా బీసీ రక్షణ చట్టం కింద శిక్షార్హులున్నారు. బీసీ రక్షణ చట్టం కేసుల్లో సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టాన్ని రూపొందిస్తున్నామన్నారు. సమావేశంలో ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందజేసిన సలహాలు సూచనలను ఇప్పటికే రూపొందించిన బీసీ ముసాయిదా రక్షణ చట్టం బిల్లులో పొందుపరుస్తామన్నారు. త్వరలో జిల్లాల్లోనూ బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. తుది నివేదికను త్వరలో జాతీయ బీసీ కమిషన్ కు అందజేస్తామన్నారు. బీసీ కమిషన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే, అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రక్షణ చట్టాన్ని సభలో ప్రవేశపెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టం అమలుకు కృషి చేస్తామని మంత్రి సవిత వెల్లడించారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ సైతం బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేలా వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. బీసీలు సమాజానికి బ్యాక్ బోన్లు అని వ్యక్తులు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అని మంత్రి సవిత తెలిపారు.

**బీసీలను వేధించిన జగన్ : మంత్రి అచ్చెన్నాయుడు**
బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు అండగా ఉంటూ వస్తున్నారన్నారు. వారు కుల వివక్షకు గురికాకుండా ఉండాలని భావించి బీసీ రక్షణ చట్టానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. దేశంలో ఎన్నో చట్టాలున్నా బీసీల రక్షణకు చట్టం లేదన్నారు. 2014-19 మధ్య జగన పాలనలో బీసీలు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. మంత్రి నారా లోకేశ్ పాదయాత్ర సమయంలో బీసీలు తమ కష్టాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఆనాడే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించిన విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ బీసీ రక్షణచట్టాన్ని తీసుకొస్తున్నామన్నారు. రెండేళ్ల నుంచి బీసీ రక్షణ చట్టం గురించి చర్చిస్తూ వస్తున్నామన్నారు. శాసనసభలో డ్రాఫ్ట్ బిల్లు ఆమోదించే ముందే కేంద్ర జాతీయ బీసీ కమిషన్ సలహాలు కూడా తీసుకుంటామన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆ రిజర్వేషన్లను 27 శాతానికి సీఎం చంద్రబాబునాయుడు పెంచారన్నారు. ప్రభుత్వం మారాక గత ప్రభుత్వం లో బలహీన వర్గాలపై కక్ష కట్టి రిజర్వేషన్లు తగ్గించారని మండిపడ్డారు. న్యాయస్థానాలు చెప్పాయని బీసీ రిజర్వేషన్లను తగ్గించేశారని, కాని, పైకోర్టుకు వెళ్లి గత ప్రభుత్వం న్యాయపోరాటం చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే, రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేటెడ్ బీసీ కమిషన్ వేశామన్నారు.బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచేలా కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
అంతకుముందు మంత్రి సవిత నేతృత్వంలో జరిగిన సమావేశంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. బీసీ రక్షణ చట్టం పటిష్టంగా ఉండేలా రూపొందించాలని సూచించారు. బీసీలను వృత్తులపరంగా, కులాల పరంగా దూషించుకుండా ఉండేలా చట్టం అమలు చేయడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు అనగాని సత్య ప్రసాద్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్, ప్రభుత్వ విప్ లు కాల్వ శ్రీనివాసులు, బొమ్మిడి నాయకర్, పలువురు ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, గల్లా మాధవి, కాగితపు కృష్ణప్రసాద్, పితాని సత్యనారాయణ, గౌతు శిరీషా, చదలవాడ అరవింద బాబు, కూన రవికుమార్, కందికుంట వెంకటప్రసాద్, బొగ్గు రమణమూర్తి, గోండు శంకర్, మామిడి గోవింద రావు సహా ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, గాదె శ్రీనివాసులు నాయుడు, బీద రవిచంద్రయాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున రావు, పలువురు న్యాయనిపుణులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. వర్చువల్ లో మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనిత, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి పాల్గొని పలు సలహాలు సూచనలు అందజేశారు.

# పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి సాధ్యం

- **జిల్లా అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలను త్సహించాలి**
- **జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం, ఆగస్టు : 05, నేటి శుభోదయ :**
పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు 70,వ జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ...పరిశ్రమల స్థాపనతోనే జిల్లాలో అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి ఇప్పటి వరకు 68 దరఖాస్తులు రాగా అందులో 48 దరఖాస్తులకు ఆమోదం తెలపడం జరిగింది. రెండు దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తొలగించడం జరిగింది మిగిలిన 18 దరఖాస్తులను త్వరలో పరిష్కరిస్తామని పరిశ్రమల శాఖ జీఎం కలెక్టర్ కు తెలిపారు.ఈ ఏడాది జిల్లాలో 20 యూనిట్లకు గాను పెట్టుబడి రాయితీ 1,88,94,691 రూపాయలు కాగా ఇందులో విద్యుత్ శక్తి రాయితీ రెండు యూనిట్లకు 47,531 రూపాయలు. ఇందులో మొత్తం రూ .1.89,42,222 రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు.జిల్లాలో భారీ మరియు అతి భారీ పరిశ్రమల స్థాపనకు వివిధ నిర్మాణ దశలలో ఉన్న సిల్వర్ స్పార్క్, సుగుణ స్పాంజ్ ప్రైవేట్ లిమిటెడ్, సరళ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్, పరిశ్రమలు త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వివిధ నూతన పరిశ్రమల నిర్మించేందుకు స్థలం కేటాయించడం జరిగిందని వీటికి సంబంధించి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి గార్లదిన్నె మండలంలోని కణంపల్లె లో భూమి అడగడం జరిగిందని అందుకు సంబంధించి (డిపిఆర్) డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను త్వరగా తయారు చేసి తమకు పంపాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. విశ్వకర్మ స్కీమ్ కు అర్హులైనటువంటి దరఖాస్తుదారులకు శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన రుణాలు మంజూరు చేయాలని ఎల్ డి ఎం కు సూచించారు. రుణాల మంజూరు లో బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం చేయకుండా అర్హులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 70 ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశాలు ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహించి మరిన్ని నూతన పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, పరిశ్రమల శాఖ జీఎం, లీడ్ బ్యాంకు మేనేజర్, ఉద్యానవన శాఖ, డిఆర్డిఏ పిడి శైలజ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భీమిలి పోలీసుల పక్కా స్కెచ్ తో

**- అటెంప్ట్ టు మర్డర్' కేసులో ఎన్‌బీడబ్ల్యు నిందితుడి అరెస్ట్!**

- **విజయనగరం లో మామిడి సాయి దుర్గను అదుపులోకి తీసుకున్న భీమిలి సీఐ దివాకర్ యాదవ్ బృందం...**
- **సాంకేతిక సమాచారంతో నిందితుడి ఆటకట్టించిన పోలీసులు...**
- **కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తే ఉపేక్షించేది లేదు : సీఐ హెచ్చరిక...**



**విశాఖపట్నం , ఆగస్టు :05, నేటి శుభోదయ :**
హత్యాయత్నం (అటెంప్ట్ టు మర్డర్) కేసులో నిందితుడిగా ఉంటూ, కోర్టు జారీ చేసిన నాన్-బెయిలబుల్ వారెంట్ తో సుదీర్ఘకాలంగా పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ నిందితుడు మామిడి సాయి దుర్గ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. భీమిలి సీఐ దివాకర్ యాదవ్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం బుధవారం విజయనగరం జిల్లా జమ్మూ నారాయణపురంలో నిందితుడిని అత్యంత వ్యూహాత్మకంగా అదుపులోకి తీసుకుంది.భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ హత్యాయత్నం కేసులో నిందితుడైన మామిడి సాయి దుర్గ కోర్టు విచారణకు హాజరుకాకుండా చాలా కాలంగా పరారీలో ఉన్నాడు. దీంతో న్యాయస్థానం అతడిపై ఎ,న్,బీ డబ్ల్యూ, జారీ చేసింది. నిందితుడిని పట్టుకునేందుకు సీఐ దివాకర్ యాదవ్ సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించి ఒక ప్రత్యేక నిఘా బృందాన్ని రంగంలోకి దించారు.నిందితుడు విజయనగరం జిల్లా, జమ్మూ నారాయణపురం లో ఉన్నట్లు పక్కా సమాచారం అందడంతో, స్థానిక పోలీసుల సహకారంతో భీమిలి పోలీసులు మెరుపు దాడి చేసి అతడిని గుట్టుచప్పుడు కాకుండా అదుపులోకి తీసుకున్నారు.సీఐ దివాకర్ యాదవ్ నిందితుడు అరెస్టుపై భీమిలి సీఐ దివాకర్ యాదవ్ మాట్లాడుతూ.. పట్టుబడిన నిందితుడిపై చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటున్నామని, గురువారం కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. న్యాయస్థానాల ఆదేశాలను లెక్కచేయకుండా, చట్టం నుంచి తప్పించుకోవాలని చూసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఎంతకాలం పరారీలో ఉన్నా చట్టం ముందు మోకరిల్లాల్సిందేనని స్పష్టం చేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారికి సారె ను సమర్పించిన నగర పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు



**విజయవాడ, ఆగస్టు 5, నేటి శుభోదయ :**
విజయవాడ నగర పోలీస్ శాఖ తరపున శ్రీకనక దుర్గమ్మవారికి ఆషాడ సారె ను సమర్పించుటకు బుధవారం ఊరేగింపుగా నగర పోలీస్ సిబ్బంది కుటుంబసభ్యులతో కలిసి విచ్చేసారు. ఇంద్రకీలాద్రికి విచ్చేసిన పోలీసు వారికి ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి కె శీనా నాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు దంపతులు, డిసిపి గుణ్ణం రామకృష్ణ,వెస్ట్ ఎసిపి దుర్గారావు, సీఐ వన్ టౌన్ గుణ రామ్ తదితరులతో పోలీస్ కుటుంబాలు పాల్గొనగా, అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, లడ్డు ప్రసాదాలను అందజేశారు.పోలీస్ కుటుంబ సభ్యులు మహా మండపం 6వ అంతస్తులో అమ్మవారి వద్ద సారె సమర్పణ చేసి ఆశీస్సులు పొందారు.

## శ్రీ శ్రీ శ్రీ పారిపల్లెమ్మ వారి దర్శనం

- **ఆలయ ధర్మకర్త దుంగ దేవన్ రాజును ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ..**



**విశాఖపట్నం ఆగస్టు : 05 , నేటి శుభోదయ :**
విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 06 అనకాపల్లి జిల్లా మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పారిపల్లెమ్మ వారిని ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం, ఆలయ ధర్మకర్త మరియు జనసేన పార్టీ, 61వ వార్డు అధ్యక్షులు , దుంగ దేవన్ రాజు అమ్మవారిని మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామపెద్దలు కండువా వేసి సాంప్రదాయకంగా సత్కరించారు, దేవన్ రాజు మాట్లాడుతూ.. ఆలయ కమిటీ సభ్యులకు , గ్రామ పెద్దలకు ఈ గౌరవ సత్కారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు, తల్లి దీవేనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో.. సనాతన ధర్మాన్ని కాపాడుతూ.. ఆధ్యాత్మికం మార్గంలో.. అందరూ నడవాలని అమ్మవారిని ప్రార్థించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు , పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించి, వ్యర్థాల నుంచే సంపద సృష్టించే దిశగా చర్యలు చేపట్టాలి వియంసి కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ, ఆగస్టు 5, నేటి శుభోదయ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా అజిత్‌సింగ్‌నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్, ఎంబీపీ స్టేడియం పరిసర ప్రాంతాలు, కొత్త రాజ రాజేశ్వరి పేట, అజిత్ సింగనగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, మౌలిక వసతులు, డ్రైనేజీ వ్యవస్థ, ఖాళీ స్థలాల వినియోగం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో నిల్వ ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలు ఎక్కువసేపు నిల్వ ఉండకుండా శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. నగరంలో వ్యర్థాల నిర్వహణను కేవలం సేకరణ, తరలింపుకే పరిమితం కాకుండా, వ్యర్థాల నుండి సంపద అనే భావనతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం సింగనగర్ ప్రాంతంలోని ఖాళీ స్థలాలను పరిశీలించిన కమిషనర్, ఆయా స్థలాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో మెప్మా మార్ట్ ఏర్పాటు చేసుకునేందుకు అనువుగా అవసరమైన మౌలిక సదుపాయాలు



కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు దోహదపడే విధంగా ఈ ప్రణాళికను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. పాత రాజరాజేశ్వరి పేటలోని సుందరమ్మ దిబ్బ ప్రాంతాన్ని పరిశీలించారు. బుడమేరు కాలువలో కలిసే అవుట్‌ఫాల్ డ్రెయిన్ వద్ద వర్షాకాలంలో నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా అవసరమైన బాక్స్ కల్వర్టులు నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో నీటి నిల్వలు, ముంపు సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కె. ప్రభుదాస్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాల కృష్ణ మూర్తి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ, ఆగస్టు 5, నేటి శుభోదయ :** ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో బుధవారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో పాటు, తనయులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ, బొండా రవితేజ, కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, విజయవాడ సెంట్రల్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, రానున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై సానుకూలంగా చర్చించారు.రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తోందని బొండా ఉమా పేర్కొన్నారు. విజయవాడ సెంట్రల్ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసు కెళ్లడంతో పాటు, పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో సమన్వయంగా



పనిచేస్తూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 11 మంది బాధితులకు 7.53 లక్షల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ, ఆగస్టు 5, నేటి శుభోదయ :** అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కార్యాలయంలో బుధవారం 58, 59 డివిజన్‌లకు చెందిన 11 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుంచి మంజూరైన మొత్తం 7,53,857 విలువైన చెక్కులను ఎమ్మెల్యే బొండా ఉమా అందజేశారు.ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య చికిత్స ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాని స్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయంలో ఈ పథకం ప్రాణాధారంగా నిలుస్తోందని ఉమా పేర్కొన్నారు. సెంట్రల్ లోని తమ కార్యాలయం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది బాధితుల నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను స్వీకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఇప్పటివరకు నియోజకవర్గంలో వందలాది మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతో పాటు అత్యవసర వైద్య చికిత్సల కోసం LOC (లెటర్ ఆఫ్ క్రెడిట్) లను కూడా అందజేసి అనేక కుటుంబాలకు అండగా నిలిచామని ఉమా చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ



పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సేవే తమ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, మాజీ కార్పొరేటర్ ఎరుబోతు శ్రావణి, క్లస్టర్ ఇంచార్జ్ వింజమూరి సతీష్, 59వ డివిజన్ అధ్యక్షులు రాజన బంగారు నాయుడు, ప్రధాన కార్యదర్శి బుదాల సురేష్, ఇంచార్జ్ Sk జాన్ వలి,Sk గౌసియా, 58వ డివిజన్ అధ్యక్షులు కూర్మాపు దుర్గారావు, ఇంచార్జ్ పిరియ సోమేశ్వరరావు, దొండపాటి సుల్తానా, అమర్నాథ్ గౌడ్, గౌసియా, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొమ్మదేవర రత్నకుమారి, రజిని, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ను కలిసిన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి

**అనంత పురం, ఆగస్ట్ 05, నేటి శుభోదయ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ & మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి మర్యాదపూర్వకంగా కలిశారు .అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు, వ్యాపారుల సౌకర్యార్థం జంబో ఫ్రూట్ షెడ్ నిర్మాణం, సి.సి. డ్రెయిన్ నిర్మాణం, పాత గోదాముల తొలగింపు తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించడం జరిగింది.ఈ ప్రతిపాదనలపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు చేపట్టేందుకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక రాజకీయ పరిస్థితులు, మార్కెట్ యార్డు అభివృద్ధి, రైతుల సంక్షేమానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించడం



జరిగింది.

# అమరావతి పోరాటం ప్రతి భారతీయుడు తెలుసుకోవాల్సిన చరిత్ర

- **కేంద్ర మంత్రి ఖట్టర్‌కు 'అమరావతి' పుస్తకం అందజేసిన ఏపీ కూటమి ఎంపీల బృందం**

**విజయవాడ, ఆగస్టు 5 , నేటి శుభోదయ :** పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి చరిత్ర, ప్రజల పోరాటం, పునర్నిర్మాణ సంకల్పాన్ని ప్రతిబింబించే "అమరావతి: ప్రజలచే నిర్మించబడింది. విధిచే రక్షించబడింది" కాఫీ టేబుల్ బుక్‌ను కేంద్ర విద్యుత్, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మోహన్‌లాల్ ఖట్టర్ కు ఏపీ కూటమి ఎంపీల బృందం మర్యాదపూర్వకంగా అందజేసింది. ఈ బృందంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు.బుధవారం పార్లమెంట్ లోని మంత్రి ఖట్టర్ కార్యాలయం లో ఆయనను కలిసి అమరావతి నిర్మాణ గాథను ప్రతిబింబించే ఈ కాఫీ టేబుల్ బుక్‌ను అందించింది. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ చిన్ని మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, రైతులు–మహిళలు సాగించిన 1,631 రోజుల ఉద్యమం, అలాగే 2024 జూన్ 2న అమరావతిని రాష్ట్ర రాజధానిగా పునరుద్ధరించిన చారిత్రక నిర్ణయం వంటి అంశాలను ఈ పుస్తకం కళ్లకు కట్టినట్లు వివరిస్తుందని తెలిపారు.అమరావతి మరపురాని పోరాటం ప్రతి భారతీయుడు తెలుసుకోవాల్సిన చరిత్ర! అని,"అమరావతి పుస్తకం కాదనీ,ఆంధ్రుల ఆత్మగౌరవానికి చిరునామా!" అని కొనియాడారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా, సంపద సృష్టి, ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ఎంపీల బృందం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చిన్ని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను దేశ నాయకత్వానికి వివరించేందుకు ఇటువంటివి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. విజయవాడ ప్రాంతంలోని పలు సమస్యలను సైతం కేంద్రమంత్రి ఖట్టర్ దృష్టికి ఎంపి చిన్ని తీసుకువెళ్లారు దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు



# దేవరపల్లి సభకు వైసీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురాం ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు

**తాడేపల్లిగూడెం ఆగస్టు 5, నేటి శుభోదయ** తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో పొగాకు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశానికి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు నేతృత్వంలో 100 కార్లు, 400 బైక్ ల పై కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ పొగాకు రైతుల కష్టనష్టాలు తెలుసుకునేందుకు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి దేవరపల్లి వస్తున్న సందర్భముగా పొగాకు రైతులకు రేటు పెంచడం జరిగిందని, గతంలో కూడా భీమవరం ఆక్వా రైతుల సదస్సుకు కూడా జగన్మోహన్ రెడ్డి వచ్చిన సందర్భంగా అప్పుడు కూడా రేటు పెంచడం జరిగిందని ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి ఇష్టానుసారంగా పరిపాలిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఒక్కసారిగా పెద్ద ఎత్తున కార్యకర్తలు తాడేపల్లిగూడెం చేరుకోవడంతో వైసిపి నాయకులు, కార్యకర్తలతో రోడ్లన్నీ దిగ్బంధంగా మారాయి. వీరిని నియంత్రించేందుకు పోలీసులు అష్ట కష్టాలు పడ్డారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడంతో తాడేపల్లిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. ఇదే ఊపును కొనసాగిస్తూ మున్సిపాలిటీ, మండల, జిల్లా పరిషత్, పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు రఘురాం నాయుడు పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం నుండి బంగారుగూడెం వరకు వైసిపి నాయకులు కార్యకర్తలు కార్లు, మోటార్ సైకిల్ ర్యాలీతో బయలుదేరి వడ్డీ నాయకత్వం వర్ధిల్లాలి, జై వడ్డీ, జై జై వడ్డీ అని నినాదాలు చేసుకుంటూ బంగారుగూడెం చేరుకున్నారు. అనంతరం అక్కడ అల్పాహారం తీసుకుని మళ్లీ ర్యాలీగా బయలుదేరి నినాదాలు చేసుకుంటూ దేవరపల్లి హెలిప్యాడ్ చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం వైసీపీ పట్టణ అధ్యక్షులు గొర్రెల శ్రీనువాసు, పెంటపాడు మండల అధ్యక్షులు కైగాల శ్రీనువాసు, రూరల్ మండల అధ్యక్షులు చిట్టూరి బాపన్న, రూరల్ కార్యదర్శి గోపిశెట్టి దొరబాబు,జిల్లా నాయకులు ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, పెంటపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు బర్ల జయ రాంబాబు, కలిశెట్టి తాతారావు, మారంపూడి ఏసుదాసు, ఉండ్రాజవరపు రాజు, సంపత్ రావు కృష్ణారావు, సబితి బ్రహ్మయ్య, తానేటి అజయ్, మేడపాటి కిరణ్ కుమార్ రెడ్డి, మొఖముట్ల శ్రీను, పాలకోడేటి సురేష్, చదలవాడ శ్రీనివాస్, కళింగ పెద లక్ష్మణరావు, బండారు రాంబాబు, కమలాకర్ రావు దేవరశెట్టి రాంబాబు, చల్లా కుమారస్వామి, కునుకు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

## ఏ పీ ఎం ఎస్ డి పి జే ఏ లోగోను ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారధి



**విశాఖపట్నం, ఆగస్టు :05, నేటి శుభోదయ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి కొలుసు పార్థసారధి విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మీడియం స్మాల్ డెయిలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్టుల అసోసియేషన్ లోగోను బుధవారం ఆవిష్కరించారు. చిన్న పత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పడిన సందర్భంగా మంత్రి లోగోను ఆవిష్కరించి,సంఘం ఏర్పాటులో కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పి.హుస్సేన్ ఖాన్,కార్యదర్శి కలిమిశ్రీ చిన్న పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు.

## తల్లి పాలతో బిడ్డకు రక్ష...



**విశాఖపట్నం ఆగస్టు : 06 , నేటి శుభోదయ :**
గాజువాక అంగన్‌వాడీ కేంద్రంలో వాసవ్య మహిళా మండలి విప్రో కేర్ కుశాల్ మెటర్నిటీ మెంటల్ హెల్త్ ప్రాజెక్ట్ , ఐసీడి ఎస్ అధ్వర్యం లో సీడీపీఓ నీలవేణి , సూపర్వైజర్ చెలయమ్మ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటాం. ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. వక్తలు మాట్లాడుతూ, తల్లిపాలు శిశువులకు ఆరోగ్యం అన్నారు.తల్లిపాలు శిశువుకు అత్యంత సురక్షితం.శిశువుకు సంపూర్ణ పౌష్టికాహారం.బిడ్డకు ముఖ్యంగా తల్లిపాలు ఇవ్వాలి. అందువల్ల బిడ్డకు కావాల్సిన అన్ని పోషకాలూ–విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్స్ లభిస్తాయి. పసిపిల్లలకు అవి ఎంతో శ్రేష్ఠమైనవి.తల్లి పాలు తాగితే పిల్లలు ఎంత బరువు ఉండాలో అంతే ఉంటారు. అధిక బరువు, అసలు బరువు లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా రావు.తల్లిపాలు తాగుతూ పెరిగే పిల్లలకు భవిష్యత్తులో డయాబెటిస్, ఒబెసిటీ సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ కార్యక్రమంలో కుశాల్ మెటర్నిటీ మెంటల్ హెల్త్ ప్రాజెక్ట్ సమన్వయ కర్త , అంగన్వాడీ టీచర్స్ మహిళలు , బాలింతలు యూపీహెచ్ సీ స్టాఫ్,జనసేన నాయకులు, తదితరులు అందరూ పాల్గొన్నారు.

## దువ్వాడలో అక్రమ పీడీఎస్ బియ్యం పట్టివే

### - 800 కేజీల కోటా బియ్యం, ఆటో సీజ్!



**విశాఖపట్నం, ఆగస్టు : 05, నేటి శుభోదయ :** కేగాజువాక, దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు నిఘా పెంచి ఈ దాడులు నిర్వహించారు. దువ్వాడ సీఐ ఎన్. గణేష్ తెలిపిన వివరాల ప్రకారం.. దువ్వాడ పోలీసులు సిబ్బందితో కలిసి రైల్వే బ్రిడ్జి వద్ద, మంగలపాలెం వైపు వెళ్తున్న మార్గంలో సాయంత్రం 06:00 గంటల సమయంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వస్తున్న ఓ ఆటోను ఆపి తనిఖీ చేయగా.. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 20 బస్తాల పీడీఎస్ బియ్యం (మొత్తం 800 కేజీలు) బయటపడ్డాయి. ? ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న గాజువాక కూర్మన్నపాలెం వడ్లపూడి ఆర్.హెచ్. కాలనీ, రామాలయం ప్రాంతానికి చెందిన కెసిరెడ్డి వెంకట రమణ (53)ను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 800 కేజీల కోటా బియ్యంతో పాటు, రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసినట్లు ఇన్స్పెక్టర్ వెల్లడించారు. పేదల బియ్యాన్ని అక్రమంగా తరలించి బ్లాక్ మార్కెట్కు తరలిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులోనూ ఇలాంటి దాడులు మరింత కఠినతరం చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

## మైనారిటీలకు సామాజిక మౌలిక సదుపాయాలు ప్రాథమిక పౌర సౌకర్యాలు సృష్టించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం - కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు




**విజయవాడ, ఆగస్టు 5 , నేటి శుభోదయ :**
పార్లమెంట్ లో ఐదు సంవత్సరాలలో ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనలు, రాష్ట్రాల వారీగా ప్రాజెక్టుల వివరాలు పై మైనారిటీ మంత్రిత్వ శాఖను ఎంపీ చిన్ని ప్రశ్నించారు ఈ ప్రశ్నకు మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు సమాధానం ఇచ్చారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రిరి జిజు సమాధానమిస్తూ ( ప్రధాన మంత్రి జన వికాస్ కార్యక్రమం (PMJVK) అనేది కేంద్ర ప్రాయోజిత పథకం, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఒకటి. దేశవ్యాప్తంగా గుర్తించబడిన మైనారిటీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలలో సామాజిక మౌలిక సదుపాయాలను సృష్టించడం, ప్రాథమిక పౌర సౌకర్యాలను బలోపేతం చేయడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం కింద చేపట్టే ప్రాజెక్టులు విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా కేంద్రీకృత సౌకర్యాలు, తాగునీరు, పారిశుధ్యం, క్రీడలు, పునరుత్పాదక శక్తి, ఇతర సామాజిక మౌలిక సదుపాయాల వంటి రంగాలను కవర్ చేస్తాయి అని అన్నారు. ఐదు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనల నుండి అందిన ప్రతిపాదనల రాష్ట్రాల వారీ వివరాలు అందించినట్లు తెలియచేసారు.ఈ పథకం దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయబడుతోంది. ఈ పథకం కింద, PMJVK మార్గదర్శకాల నిబంధనలకు లోబడి, 15 కిలోమీటర్ల పరిధిలో 25% కంటే ఎక్కువ మైనారిటీ జనాభా ఉన్న ప్రాంతాలలో ప్రాజెక్టులను ప్రతిపాదించవచ్చు. అర్హత గల ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉన్న డిమాండ్ ఆధారంగా, ఆయా రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ఉండే రాష్ట్ర స్థాయి కమిటీ (SLC) అటువంటి ప్రతిపాదనలను సిఫార్సు చేస్తుంది.ఈ పథకం అర్హత గల జిల్లాల జిల్లా వారీ జాబితాను నోటిఫై చేయదు లేదా నిర్వహించదు. PMJVK మార్గదర్శకాలకు అనుగుణంగా, 15 కిలోమీటర్ల పరిధిలో 25% కంటే ఎక్కువ మైనారిటీ జనాభా అనే ప్రమాణం ఆధారంగా, ప్రాంత స్థాయిలో అర్హతను నిర్ణయిస్తున్నట్లు తెలిపారు గత ఐదేళ్లలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీఎంజేవీకే కింద ఏ కొత్త ప్రాజెక్టుకు గానీ, నిధులకు గానీ మంజూరు చేయలేదు. అయితే, ఇదే కాలంలో కొనసాగుతున్న పీఎంజేవీకే ప్రాజెక్టుల అమలు కోసం రాష్ట్రానికి రూ. 8.76 కోట్లు విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 2025–26లో పీఎంజేవీకే కింద పరిశీలన కోసం, మొత్తం రూ. 101.88 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో కూడిన 26 యూనిట్ల 7 ప్రాజెక్టులను సమర్పించింది.అయితే, PMJVK పథకం ప్రస్తుతం 31 మార్చి 2026 వరకు ఆమోదించబడింది అని అన్నారు

## డీఎస్సీపై వైసీపీ చేస్తున్న అవాస్తవాలను తిప్పికొట్టాలి

- ఒక్క లోపం లేకుండా డీఎస్సీని సమర్ధవంతంగా నిర్వహించాంఎమ్మెల్యే గద్దె



**విజయవాడ, ఆగస్టు 5, నేటి శుభోదయ :**
ఒక్క లోపం కూడా లేకుండా డీఎస్సీని నిర్వహించి·16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కావాలనే కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు డీఎస్సీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ అవాస్తవాలను ప్రచారం చేస్తుందన్నారు. బుధవారం ఉదయం తూర్పు లోని 21వ డివిజన్ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు దమ్మాలపాటి రంగారావు వితరణ చేసిన యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలోనే ఈ కళాశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కళాశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను కూడా భర్తీ చేశామన్నారు. ఇంకా ఏ విధమైన సౌకర్యాలు అవసరమైనా వెంటనే వాటిని సమకూర్చడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే చెప్పారు. విద్యాశాఖా మంత్రిగా నారా లోకేష్ విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో సీట్లు ఖాళీ లేకపోతేనే ప్రవేటు విద్యాసంస్థల వైపు తల్లిదండ్రులు చూసేలా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నారా లోకేష్ పనిచేస్తున్నారని చెప్పారు. డీఎస్సీని ఒక్క లోపం కూడా లేకుండా సమర్ధవంతంగా అమలు చేశామన్నారు. డీఎస్సీపై బురద చల్లాలని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. త్వరలో మరోసారి డీఎస్సీని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. వైఎస్.వివేకానందరెడ్డి మరణించిన తర్వాత, మొదట గుండెపోటుతో చనిపోయారని చెప్పారని, తర్వాత పోలీసుల విచారణతో ఆ కుటుంబంలోనే వారే హత్య చేశారని తేలిందని, ఆ హత్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేయించారని అవాస్తవాలు ప్రచారం చేయడానికి వైఎస్.జగన్ ప్రయత్నించాడని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి అనే మొక్కలు నాటారని, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు ఆ మొక్కలను నీళ్ళు పోసి పెద్దది చేయబట్టే ఇప్పుడు హైదరాబాద్ విశ్వవ్యాప్త నగరంలో మారిందని చెప్పారు. కాని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేసిన అభివృద్ధిని నాశనం చేశారని చెప్పారు. ప్రజాధనంతో నిర్మాణం చేసిన ప్రజావేదికను జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే పునాదులతో సహా తొలగించారని చెప్పారు. అన్నా క్యాంటీన్‌లను తొలగించారని చెప్పారు. దుష్ట పాలన చేసినందు వల్లనే గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 11 అసెంబ్లీ సీట్లు ఇచ్చారన్నారు. డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న అవాస్తవాలను ప్రజలు గమనించి తిప్పికొట్టాలని గద్దె చెప్పారు. దమ్మాలపాటి రంగారావు మాట్లాడుతూ కళాశాలలో చదువుకుంటున్న వారు చాలా పేద వారు కావడం వల్ల వారికి అవసరైన సౌకర్యాలను కల్పిస్తున్నామని, ప్రతి ఏడాదీ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, గొరిపర్తి నామేశ్వరరావు, కోర్ర అప్పన్న, గల్లా శ్రీను, పెద్ది అన్నారావు, కేశనం భవన్నారాయణ, గుండు శ్రీను, కొడాలి సాయిబాబా, పులమోలు లక్షి , మండల మల్లేష్, తాడ్వాయి సత్యనారాయణ, వేములపల్లి భవానీ, గద్దె రమేష్, కోడూరు పవన్, తెంటు రాజేష్, నడికొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో టీడీపీ డోర్ టూ డోర్ కార్యక్రమం ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ, ఆగస్టు 5 , నేటి శుభోదయ :**
టీడీపీ డోర్ టూ డోర్ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.బుధవారం ఉదయం తూర్పు లోని 21వ డివిజన్‌లో టిడీపీ డోర్–టు–డోర్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిధిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ డోర్–టు–డోర్ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇళ్ళకు వెళ్ళినప్పుడు ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. తల్లికి వందనం పథకంలో భాగంగా చదువుకుంటున్న ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు జమ చేశామని, స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్రం మొత్తం ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించామన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నామని తమకు చాలా సంతోషంగా ఉందని మహిళలు వచ్చి తమకు చెబుతున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు వారికి నచ్చిన దేవాలయానికి వెళ్ళి దర్శించుకుంటున్నారని చెప్పారు. దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులను కూడా స్వయంగా వెళ్ళి చూడటానికి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. నిధులు సమకూర్చుకున్న వెంటనే ప్రతి మహిళకు నెల రూ.1500 ఇచ్చే పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. కూటమిలో భాగస్వాములం కావడం వల్ల కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా నిధులు జమవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, గొరిపర్తి నామేశ్వరరావు, కోర్ర అప్పన్న, గల్లా శ్రీను, పెద్ది అన్నారావు, కేశనం భవన్నారాయణ, గుండు శ్రీను, కొడాలి సాయిబాబా, పులమోలు లక్షి , మండల మల్లేష్, తాడ్వాయి సత్యనారాయణ, వేములపల్లి భవానీ, గద్దె రమేష్, కోడూరు పవన్, తెంటు రాజేష్, నడికొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
గురువారం | హైదరాబాద్
06 - 08 - 2026
www.netisubhodaya.com


### సమాజాన్ని ఉద్ధరిస్తూ, రాబోయే తరాలకు మంచి నైతిక విలువలు బోధిస్తున్న 'ప్రవచన చక్రవర్తి'

# బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారికి అసంఖ్యాకంగా పెరుగుతున్న అభిమానులు..!!

- రెండు తెలుగు రాష్ట్రాలతో పాటుగా విదేశాల్లోనూ 'చాగంటి' వచనాలను విశేషంగా ఆదరిస్తున్న శ్రోతలు..!
- గోదావరి జిల్లా వాసి కావడం గోదావరి ప్రాంతంలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరికి గర్వకారణం..!









**కోరుకొండ,నేటి శుభోదయ ప్రతినిధి, (సీనియర్ జర్నలిస్ట్ అడివారపు కన్నారావు) :** ప్రముఖ సినీ నటులకు, రాజకీయ నాయకులకు తీసిపోని పేరు ప్రఖ్యాతులు ఉన్నటువంటి ప్రముఖ ప్రవచన కారుడు శ్రీ చాగంటి కోటేశ్వర రావు గారు. వేదమూర్తి, పండితునిగా చాగంటి విశేష కీర్తి ప్రతిష్టలను ఆర్జించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటుగా విదేశాల్లోను ఆయన పర్వచ నాలకు రోజురోజుకు అభిమానులు అసంఖ్యాకంగా పెరుగుతున్నారు. కాకినాడ వాస్తవ్యులైన చాగంటి వారు ఎఫ్.సి.ఐ లో మానేజర్ గా విధులు నిర్వర్తించారు. తండ్రి సుందర శివరావు , తల్లి సుశీలమ్మ దంపతులకు 1959 జూలై 14 న ఏలూరులో జన్మించారు శ్రీ కోటేశ్వర రావు గారు. పూర్తి పేరు రాజా వీర వెంకట బసవ కోటేశ్వర రావు. విద్యార్హతలు : ఎ.వి.ఎన్ కళాశాల , విశాఖ నుండి బాచిలర్ ఆఫ్ కామర్స్ డిగ్రీ , సిబ్బంది నిర్వహణ మరియు పారిశ్రామిక సంబంధాలపై పి.జి డిగ్రీ పొందారు. భార్య సుబ్రహ్మణ్యేశ్వరి . వీటికి ఇద్దరు సంతానం. కుమారుడు శివ చరణ్ శర్మ. కుమార్తె నాగశ్రీ వల్లి. అష్టాదశ పురాణాలను అవపోసన బట్టి తనదైన శైలిలో పామరులకు సైతం అర్ధమయ్యే రీతిలో ప్రవచనాల రూపంలో వినిపించడం వారిలోని గొప్ప లక్షణం. ఎ.పి ప్రభుత్వం నుండి కళారత్న ( హంస ) పురస్కారం 2016 ఏప్రిల్ 8 న అందుకున్నారు. పిన్నమనేని & సీతాదేవి ఫౌండేషన్ 26 వ వార్షిక పురస్కారం అందుకున్నారు. సాహిత్యంలో డాక్టరేట్ ను రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం , తిరుపతి వారు 5-3-2012 న వాచస్పతి పట్టాను (సాహిత్యంలో డాక్టరేట్ ) అందించారు. కంచికామకోటి పీఠాధిపతి , ఉప పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో 30-9-2012 న కంచి పీఠం తరపున ' ప్రవచన చక్రవర్తి ' బిరుదును అందుకున్నారు. 2015 లో విజ్ఞాన్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ అందించారు. భార్య సుబ్రహ్మణ్యేశ్వరి కూడా వ్యవసాయ శాఖలో ఉన్నతాధి కారిణి . కార్యాలయానికి ఏ రోజు సెలవు పెట్టి ఎరుగరు చాగంటి వారు. ఆలస్యం అవుతుందని ముందస్తు అనుమతి కూడా ఏ రోజు తీసుకోలేదు. ప్రవచసనలకు ఎటువంటి పారితోషికం తీసుకోరు. బైట ప్రవచనాలను వెళ్ళవలసి వస్తే సొంత ఖర్చులతో వెళ్లి వస్తారు. కారు లేదు . మోటారు సైకిలే వాహనం. మాజీ ప్రధాని పి.వి.నరసింహా రావు గార్ని ఒకసారి కలుసుకోవడం జరిగింది. మీ ఆధ్యాత్మిక పరిజ్ఞానం అమోఘం , నేనిప్పుడు మంచి స్థితిలో వున్నాను , ఏమైనా అడగవచ్చు అనగా , మీకూ - మాకు ఇవ్వవలసింది ఆ పరమాత్మే గాని వేరేవారు కాదు, అయినా మీ సహృదయానికి కృతజ్ఞతలు , నాకేమీ ఆశలు లేవని తెలిపి వెళ్ళిపోయాడు. శ్రీ చాగంటి వారు మొదటగా ప్రవచనం కాకినాడ లోని అయ్యప్ప దేవాలయంలో మొదలు పెట్టారు. సాయంత్రం విధుల నుండి వచ్చిన పిదప , భక్తులకు భారత , భాగవత ప్రవచనాలు ఇచ్చేవారు. డబ్బు తీసుకునే వారు కాదు. నిదానంగా ఆయన స్వరం , ధారణశక్తి , విజ్ఞానం , విశదీకరణ భక్తులను ఆకర్షించాయి. అభిమానులు పెరుగుతూ వచ్చారు. మొదట కాకినాడ దాటి వెళ్లేవారు కాదు. 1998 లో తల్లి స్వర్గస్తు రాలైన పిదప బైటి ప్రాంతాలకు వెళ్ళి ప్రవచనం ఇవ్వడం మొదలు పెట్టారు. 2018 ఆగస్టులో ఉద్యోగ విరమణ చేసారు. చాగంటి వారి వంశంలో గత 6 తరాల నుండి ఎవరికో ఒకరికే సరస్వతి కటాక్షం దక్కుతోంది. 4 సంతానంలో చాగంటి కోటేశ్వర రావు గార్కి సరస్వతి కటాక్షం లభించింది. ఉద్యోగంలో చేరిన పిదప కుటుంబ బాధ్యత వహించారు. 1 అక్క , 1 చెల్లెలు , 1 తమ్ముడు బాధ్యతలు తీసుకుని వారి వివాహాలు నెరవేర్చారు. తన 6 సం.ల వయస్సులో తండ్రి మరణించడంతో తల్లి పడే కష్టాన్ని చూసాడు. కష్టార్జితాన్ని కుటుంబం కోసం వెచ్చించాడు. అహోరాత్రులు సరస్వతి ఉపాసనే లక్ష్యంగా విద్యను అభ్యసించాడు. పాఠశాల దశ నుండే విద్యాబుద్దులు వికసించి , విశ్వ విద్యాలయ స్థాయిలో బంగారు పథకం పొందాడు. గ్రంధాన్ని ఒకసారి అటునుండి ఇటు తిరగవేస్తే ఎక్కడ ఏ పుటలో ఏమున్నదో తెలుపగలరు. మండల దీక్షతో 42 రోజుల సంపూర్ణ రామాయణం, 42 రోజులు భాగవతం, 30 రోజులు శివపురాణం , 40 రోజుల పాటు శ్రీ లలితా సహస్ర నామం అనర్గళంగా ప్రవచించేవారు. రామాయణంలో అయితే బాలరామాయణం నుండి పట్టాభిషేకం వరకు ప్రవచనం చెబుతారు. శివ పురాణంలో భక్తుల కథలు, మార్కండేయ ఛారిటీ, నంది కథ, జ్యోతిర్లింగ వర్ణన, లింగావిర్భావం , రమణ మహర్షి జీవితం చెబుతారు. వారి విశ్లేషణలో భారతం లోని విరాట పర్వం లోని అజ్ఞాతవాస పర్వం అత్యద్భుతంగా చెబుతారు. భాగవతంలో భాగవతుల కథలు, కృష్ణావతారం పూర్తిగా చెబుతారు. ఇందులో శ్రీకృష్ణ నిర్యాణం, పాండవుల మహాప్రస్థానం కథ విశేషంగా ఆకర్షిస్తుంది. సౌందర్య లహరి ఉపన్యాసాలు, ఆదిశంకరాచార్య విరచిత సౌదర్య లహరికి వివరణలు అందిస్తారు. షిరిడీ సాయిబాబా కథలు కూడా చెబుతారు. రుక్మిణీ కళ్యాణం, కనకధార స్తోత్రం , గోమాత విశిష్టత , భజ గోవిందం, గురు చరిత్ర , కపిల తీర్థం, శ్రీరాముని విశిష్టత, తిరుమల విశిష్టత , హనుమజ్జయంతి , సుందర కాండ , హనుమద్వైభవం, భక్తి, సామాజిక కర్తవ్యం , శంకరాచార్య జీవితం, శంకర షట్పది , సుబ్రహ్మణ్య జననం మొదలగు ప్రవచనాలు చేయడం జరిగింది. అన్నవరం వైభవం, అయ్యప్ప దీక్ష, అయ్యప్ప వైభవం, అరుణాచల మహత్యం, అర్ధ నారీశ్వర స్తోత్రం, అష్టపుష్ప పూజ, అష్టమూర్తి తత్వం, ఆది శంకరాచార్య వైభవం, ఉపనయనం, కర్మ పునర్జన్మ, కలియుగము - సాధన, కాత్యాయిని వైభవం - వ్రతం, కార్తీకమాస మహత్యం - వైభవం, కాలం - మాట , శ్రీకాళ హస్తీశ్వర వైభవం - శతకం , కాశీయాత్ర, కాశీ రామేశ్వరం - కాశీ విశ్వనాధ వైభవం , కుటుంబ వైభవం , కోపం - పరిశుభ్రత , పంచ నదుల ప్రాశస్త్యం , గజేంద్ర మోక్షం, గురు వైభవం, గురుకృప, చెంగాళమ్మ వైభవం, జగన్మాత వైభవం, జీవన యాగం, దక్షిణామూర్తి వైభవం, దశావతారాలు, దాశరధీ శతకం, దీపావళి చరిత్ర, దేవాలయ వైశిష్ట్యం , ద్రాక్షారామం , దేవీ భాగవతం , నవరాత్రులు , దేవీతత్వం, ధర్మ వైశిష్ట్యం - సోపానాలు , దానం - ధర్మా చరణ , ధ్యాన ప్రక్రియ , నవరత్న మాలిక , నేటి సమాజం , నైరాశ్యం , పురుషార్ధం , పూజ పరమార్ధం , పూజ విధి, ప్రశ్నోత్తరాలు , భజగోవిందం , భారత సంస్కృతి , మనగుడి , మనస్సు - భక్తి , మాతృ వందనం , మానవీయ సంబంధాలు, రూపం కన్నా శీలం మిన్న, లక్ష్యసిద్ధి , తీర్థయాత్ర, విద్యార్థుల మార్గ దర్శనం - సందేశం , వినాయక వైభవం, వివాహ వైభవం, వివేక చూడామణి , వేదం , వ్యక్తిత్వ వికాసం , శాంతి , శీల నిర్మాణం , వెంకటేశ్వర వైభవం , వ్యాస వైభవం , శ్రీశైల మహత్యం , సంస్కారం , సత్యన్నారాయణ వైభవం , వ్యాస వైభవం , సనాతన ధర్మం , సేవ మొదలగు 200 లకు పైగా వివిధ రకాల అంశాలపై ప్రవచనాలు ఇవ్వడం జరిగింది. ఉద్యోగ విధుల్లో ఉండగా శని , ఆదివారాలు మాత్రమే ప్రవచనాలు అందించే వారు. అది కూడా కాకినాడలో మాత్రమే చేసేవారు. ఛానళ్ల వారు అక్కడికే వెళ్లి రికార్డు చేసుకునే వారు. 2 పడకల చిన్న ఇల్లు మాత్రమే వారి సొంత నివాసం. ఎఫ్.సి.ఐ డైరెక్టర్ ఒక క్రైస్తవుడు. చాగంటి వారు కార్యాలయానికి వెళ్ళగానే తాను చాగంటి వారి కంటే పై స్థాయి ఉద్యోగి అని కూడా చూడకుండా స్వయంగా చాగంటి వారికి ఎదురేగి బూట్లు విప్పి , నమస్కారం చేసి కుర్చీ వరకు వెళ్లి కూర్చోబెట్టి వచ్చేవారు. వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో నిల్వ అనేది లేదు. వస్త్ర ధారణకు 2 , 3 ధోవతులు , 4 పంచెలు మాత్రమే రోజువారీ వస్త్రాలు . కార్యాలయానికి వెళ్ళే రోజుల్లో 4 జతల వస్త్రాలు ఉండేవి. ఉద్యోగంలో ఉండగా చాగంటి వారి మీద ఆకాశ రామన్న ఉత్తరాలు వచ్చేవట . ఆయన గురించి తెల్సిన పై ఉద్యోగులు వాటిని చించి పారేసేవారట. వీరి ప్రవచనాలు విన్నవారు దేవాలయాల విశిష్టత తెల్సి దేవాలయ సందర్శాలు చేసేవారట. వీరిని శ్రీ గురజాడ అప్పారావు పురస్కారానికి ఎంపిక చేయడం వివాదాస్పదం అయ్యింది. శ్రీ అప్పారావు గారు జీవితాంతం హేతువాదిగా వున్నారని , దేవుని ప్రవచనాలు బోధించే చాగంటికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. చాగంటి వారి కుమారుడు , కుమార్తె హైద్రాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. స్వరపేటిక దెబ్బతింటున్న ప్రవచనాలు ఆపలేదు. శారీరక రుగ్మతలు వెంటాడుతున్నాయి. తన ప్రవచనాలు క్యాసెట్ల రూపంలో జన బాహుళ్యంలోకి వెళుతున్నా అమ్మే సంస్థల దగ్గర రాయల్టీ ఏ మాత్రం వసూలు చేయని నికార్సయిన ఉదార వాది చాగంటి వారు. ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు 2016 లో సాంస్కృతిక సలహాదారుని గాను , మరల 2024 నవంబర్ 9 న విద్యార్థులు - నీతి - విలువలు గురించి విద్యార్థుల్లో చైతన్యం కోసం ప్రభుత్వ సలహాదారుగా నియమించింది . ప్రభుత్వ సౌకర్యాలు తీసుకోనని , కారు , రక్షణ పరివారాన్ని కూడా తిరస్కరించి ఉచితంగా సేవలు అందిస్తున్నారు. అయితే 2019 తరువాత వై.సి.పి ప్రభుత్వం టి.టి.డి ధార్మిక కార్యక్రమాల సలహా దారునిగా నియమించింది. అయితే ఆహార నియమాల గురించి ఖచ్చితంగా పాటించాలని పదే పదే చెబుతుంటారు. ఏది అవసరమో అదే తినమని , ఎంత మేరకు అవసరమో అంతమేరకే భుజించమని చెబుతారు. శరీరం ఆరోగ్యంగా వున్నప్పుడే కుటుంబానికి , సమాజానికి సేవ చేయాలనీ చెబుతారు. మంచాన బడితే ఎలా సేవ చేస్తామని , మనకే సేవ చేసే వ్యక్తి ఇంకొకరు అవసరం అవుతారని చెబుతారు. మన చేత తినబడేది అన్నం , మనలను తినేసేది కూడా అన్నమే అని చెబుతారు. నాలుకకి - కడుపుకి విరోధం , కంటికి - కడుపుకు దగ్గర సంబంధం , కడుపు నిండితే కనురెప్ప వాలుతుంది , రుచికోసం పదార్థాలను తీసుకురమ్మని నాలుక అడుగుతుంది , మధుమేహ రోగులను తీపి తినమని నాలుక పదే పదే కోరుతుంది . రుచి అనేది ఒక్క క్షణంలో అంతం అవుతుందని ఆయన చెబుతారు. సాయిబాబా మానవుడు కాబట్టి దేవుళ్ళ మాదిరి ఆయనకు విగ్రహారాధన చేయరాదనే వ్యాఖ్యకు సాయి భక్తులు అభ్యంతరం తెలిపారు. అలాగే శ్రీకృష్ణుడిపై చేసిన వ్యాఖ్యకు అఖిల భారత యాదవ సంఘం నిరసన తెలిపితే తరువాత వాటిపై వివరణ ఇవ్వవలసి వచ్చింది. మగ స్నేహాలున్న ఆడపిల్లను ఇంటి కోడలిగా తీసుకురాకూడదనే వ్యాఖ్యపై మహిళా సంఘాలు నిరసన తెలియజేసిన సందర్భాలు వున్నాయి. భావాన్ని అర్ధం చేసుకోవడంలో తేడాలే గాని ఉద్దేశ్య పూర్వకంగా చాగంటి వారు చేసిన వ్యాఖ్యలు కావవి. ఆయన మన గోదావరి జిల్లా వాసి కావడం గోదావరి ప్రాంతంలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరికి గర్వకారణం మని చెప్పడం నిర్వివాదాంశం మేధావులు సైతం ప్రశంసిస్తున్నారు.

## భీమిలి బీచ్ రోడ్డులో ఘోర ప్రమాదం : ఇద్దరు బలి..

- తిమ్మాపురం వద్ద అదుపుతప్పిన బైక్...
- కారును డీకొట్టి, మహిళపైకి దూసుకెళ్లిన వైనం...
- ఒకరు అక్కడికక్కడే, మరొకరు ఆస్పత్రిలో మృతి...



**విశాఖపట్నం, ఆగస్టు : 05 ,నేటి శుభోదయ :**
భీమిలి మండలం తిమ్మాపురం జాతీయ రహదారి (బీచ్ రోడ్డు)పై బుధవారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగం ఇద్దరి ప్రాణాలను బలి తీసుకోగా స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.ప్రమాదం జరిగిందిలా..పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఒక ద్విచక్ర వాహనం అతివేగంగా భీమిలి వైపు నుంచి విశాఖ వైపు వెళ్తోంది. తిమ్మాపురం సమీపానికి వచ్చేసరికి బైక్ ఒక్కసారిగా అదుపుతప్పింది. పక్కనే వెళుతున్న కారును బలంగా డీకొట్టింది. అంతటితో ఆగకుండా, అదే సమయంలో రోడ్డు దాటుతున్న ఓ మహిళపైకి బైక్ దూసుకెళ్లింది.ఈ భీకర ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న విజయనగరం జిల్లా, జామి మండలానికి చెందిన గ్రంథి సూరి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.అటు రోడ్డు దాటుతూ బైక్ కింద పడిన తిమ్మాపురానికి చెందిన కృష్ణవేణి (43) తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి కన్నుమూశారు.సమాచారం అందుకున్న భీమిలి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, భీమిలి – విశాఖ బీచ్ రోడ్డు మృత్యుకూడలిగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఈ మార్గంలో వాహనాల వేగం మితిమీరిపోతోందని, నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. వేగ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సిక్కోలులో ఏసీబీకి చిక్కిన వీఆర్వో మల్లేశ్వరరావు



**విశాఖపట్నం, ఆగస్టు 05 , నేటి శుభోదయ**
శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలో పెంట సచివాలయ పరిధిలో భూ సమగ్ర రీ సర్వేలో భాగంగా ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ వీఆర్వో మల్లేశ్వర రావు ఏసీబీకి చిక్కాడు. సహపురం గ్రామానికి చెందిన ఓ రైతు భూ సర్వేకు సంబంధించి సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. వీఆర్వో రూ. 20 వేలు డిమాండ్ చేయగా రైతు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు దాడులు జరపగా లంచం తీసుకుంటూ వీఆర్వో మల్లేశ్వర రావు పట్టుబడ్డాడు.

## ఏపీలో ఇక పై వాట్సప్ లో కూడా సదరం సేవలు...



**విశాఖపట్నం , ఆగస్టు 05, నేటి శుభోదయ :**
ఏపీలోని దివ్యాంగుల సౌలభ్యం కోసం 'మనమిత్ర' వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సదరం సేవలను ఏపీ ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. 9552300009 నెంబర్కు హాయ్ అని మెసేజ్ పంపి స్లాట్ బుక్ చేసుకోవడంతో పాటు సర్టిఫికెట్లను నేరుగా డౌన్లోడ్ చేసుకునే సదుపాయం కల్పించింది. ఈ డిజిటల్ సేవలను దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీజీఎస్ అధికారులు కోరారు.

## రాజానగరం నియోజకవర్గ రైతాంగానికి తీపి కబురు..!!

- కోరుకొండ ఈనాం భూముల సమస్య పరిష్కారంలో కీలక పరిణామం – ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ
- మొదటి విడతగా 138 ఎకరాల భూములకు సెక్షన్ 22A (నిషేధిత జాబితా) నుండి విముక్తి.!
- రైతన్నల సంక్షేమమే ధ్యేయం.. మరో 15 రోజుల్లో మిగిలిన 106 ఎకరాలకు కూడా విముక్తి..!
- రెవెన్యూ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే..





**కోరుకొండ, ఆగస్టు 5 , నేటి శుభోదయ :**
రాజానగరం నియోజకవర్గ పరిధిలోని కోరుకొండ ఈనాం భూముల దీర్ఘకాలిక సమస్య పరిష్కారంలో సరికొత్త అధ్యాయం మొదలైందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ భూ సమస్యలు, రెవెన్యూ మరియు ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ఆయన రెవెన్యూ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా తాను పట్టుదలతో శ్రమించి చేసిన కృషితో కోరుకొండ ఈనాం భూముల సమస్య కొలిక్కి వచ్చిందన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా 138 ఎకరాల భూములకు నిషేధిత జాబితా (Section 22A) నుండి విముక్తి లభించిందని ప్రకటించారు. ఈ విముక్తితో ఇకపై ఈ భూముల క్రయవిక్రయాలకు (అమ్మకాలు, కొనుగోళ్లు) ఎలాంటి ఇబ్బందులు ఉండవని, రైతులు తమ భూములపై పూర్తి హక్కులు పొందుతారని స్పష్టం చేశారు. లబ్ధిదారులైన రైతులందరూ వెంటనే ముందుకు వచ్చి తమ భూములకు మ్యుటేషన్ (నామమార్పిడి) చేయించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, మరో 15 రోజుల్లో మిగిలిన 106 ఎకరాలకు కూడా నిషేధం నుండి పూర్తి విముక్తి కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం రెవెన్యూ అధికారులతో జరిగిన సమీక్షలో నియోజకవర్గ పరిధిలోని కీలకమైన 9 అంశాలపై సమగ్ర చర్చ జరిపి, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు..అసైన్డ్ భూములు మరియు సెక్షన్ 22A వివరాలు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతుల అసైన్డ్ భూములకు, పొరపాటున 22A జాబితాలో చేరిన ప్రైవేట్ పట్టా భూములకు త్వరితగతిన విముక్తి కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలి.లేఅవుట్ కన్వర్షన్ (భూ వినియోగ మార్పిడి) వివరాలు: వ్యవసాయ భూములను నివాస, వాణిజ్య అవసరాల కోసం మార్పిడి చేసే ప్రక్రియలో పారదర్శకత పాటించాలి. అధికారిక లేఅవుట్‌లలో నిబంధనల ప్రకారం అనుమతులు ఉండేలా చూడాలి.ఉమ్మడి స్థలాల (కామన్ సైట్) వివరాలు: ప్రైవేట్ మరియు ప్రభుత్వ లేఅవుట్‌లలో కేటాయించిన పార్కులు, రోడ్లు, ఉమ్మడి స్థలాలను (Common Sites) స్థానిక సంస్థలకు గిఫ్ట్ డీడ్ ద్వారా బదిలీ చేసి, ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాలి.ప్రభుత్వ భూముల లభ్యత వివరాలు: నియోజకవర్గంలో ప్రభుత్వ పరిధిలో ఉన్న భూముల లభ్యతను వెబ్‌ల్యాండ్ (Webland) ద్వారా నిరంతరం నిఘా ఉంచి, ప్రభుత్వ అవసరాలకు మరియు పేదల సంక్షేమానికి వాటిని సిద్ధం చేయాలి.పట్టా భూముల వివరాలు: రైతుల ప్రైవేట్ పట్టా భూములకు సంబంధించిన రికార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు మరియు ROR-1B లో ఎటువంటి తప్పులు లేకుండా సక్రమంగా నిర్వహించాలి.★ఇండ్ల పట్టాల వివరాలు: ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఇండ్ల పట్టాల (Housing Pattas) పంపిణీ ప్రక్రియను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలి.ఇండ్ల స్థలాల లేఅవుట్ వివరాలు: నివాస స్థలాల లేఅవుట్‌లలో కనీస రోడ్డు వెడల్పు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులు ఖచ్చితంగా ఉండేలా టౌన్ ప్లానింగ్ నిబంధనలు అమలు చేయాలి.రీ సర్వే మరియు రెవెన్యూ సదస్సుల వివరాలు: గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి. 'రెవెన్యూ సదస్సుల' (Grievance Camps) ద్వారా గ్రామాల స్థాయిలోనే భూ వివాదాలు, మ్యుటేషన్లు మరియు సరిహద్దు తగాదాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.★పౌరసరఫరాల పథకాల వివరాలు: రేషన్ కార్డుదారులకు బయోమెట్రిక్ విధానం ద్వారా నాణ్యమైన బియ్యం, నిత్యావసర సరుకులు ఎలాంటి అవకతవకలు లేకుండా సక్రమంగా అందేలా పౌరసరఫరాల కేంద్రాలను పర్యవేక్షించాలి.'రైతన్నల సంక్షేమమే మన ధ్యేయం!' అని పునరుద్ఘాటిస్తూ, నియోజకవర్గ ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం..!

### -రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి





**విశాఖపట్నం, ఆగస్టు : 05, నేటి శుభోదయ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీరెడ్డి జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, జడ్పీ ఉన్నత పాఠశాల (జడ్పీ హెచ్ ఎస్ ) చిన్నదొడ్డిగల్లు, ఎంపీపీ పాఠశాల (ఎంపీపీ స్కూల్ ) చిన్నదొడ్డిగల్లు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, నక్కపల్లి మరియు ఎంఎల్ఎస్ పాయింట్, నక్కపల్లిలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా రికార్డుల నిర్వహణ, పోషకాహార పంపిణీ, గుడ్లు, పాలు సరఫరా, ఈ–స్టాక్ నిర్వహణలో అనేక తీవ్రమైన లోపాలు వెలువడ్డాయి కేంద్రాలలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడం, టేక్ హోమ్ రేషన్ (టీ హెచ్ ఆర్ ) పంపిణీ రిజిస్టర్లను పూర్తిగా నమోదు చేయకపోవడం, లబ్ధిదారుల సంతకాలు తీసుకోకపోవడం, పంపిణీ వివరాలను నమోదు చేయకపోవడం గుర్తించారు.చిన్నదొడ్డిగల్లు–I కేంద్రంలో ఈ–స్టాక్ (ఆన్లైన్ స్టాక్ ) మరియు భౌతిక నిల్వల మధ్య భారీ వ్యత్యాసం గుర్తించారు. ఈ–స్టాక్‌లో 1,052 గుడ్లు నమోదై ఉండగా, భౌతికంగా 258 గుడ్లు మాత్రమే ఉండటంతో 532 గుడ్లకు సంబంధించి తీవ్ర వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు.చిన్నదొడ్డిగల్లు–II కేంద్రంలో హాజరు రిజిస్టరులో 9 మంది పిల్లలు మాత్రమే నమోదు చేసి ఉండగా, ఆన్‌లైన్‌లో 10 మంది పిల్లలను నమోదు చేసి, 10 మంది హాజరైనట్లు నమోదు చేయడం గుర్తించారు. అలాగే వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా సూపర్‌వైజర్ తనిఖీ చేసినట్లు సంతకం చేయడం తీవ్ర నిర్లక్ష్యమని పేర్కొన్నారు.చిన్నదొడ్డిగల్లు–III కేంద్రంలో టేక్ హోమ్ రేషన్ ( టీ హెచ్ ఆర్ )ను పంపిణీ చేయకముందే రిజిస్టర్లలో పంపిణీ చేసినట్లు నమోదు చేయడంతో పాటు, ఆగస్టు నెల పంపిణీ జరగకపోయినా లబ్ధిదారుల సంతకాలు తీసుకున్నట్లు చూపించడం అత్యంత తీవ్రమైన అవకతవకగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు అభివర్ణించారు. అదేవిధంగా సీడీపీఓ తనిఖీ నమోదు పుస్తకాలను నిర్వహించకపోవడం కూడా గుర్తించారు.గుడ్లు, పాలు నిల్వల లెక్కల్లో కూడా వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. కొన్ని కేంద్రాల్లో పిల్లలకు ఉదయం 11 గంటలు దాటినా గుడ్లు, పాలు పంపిణీ చేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం చిన్నారుల పోషకాహార హక్కుకు భంగం కలిగించడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల, ఎంపీపీ పాఠశాల, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, నక్కపల్లి మరియు ఎంఎల్ఎస్ పాయింట్, నక్కపల్లిలను కూడా పరిశీలించి మధ్యాహ్న భోజన పథకం, ఆహార నిల్వలు, నాణ్యత, రికార్డుల నిర్వహణపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యం, పోషకాహార పంపిణీలో లోపాలు, పర్యవేక్షణ వైఫల్యాలపై సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, సీడీపీఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, బాధ్యులపై తక్షణ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఆహార భద్రత చట్టం–2013 లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యమైన ఆహారం, గుడ్లు, పాలు సకాలంలో పంపిణీ చేయడంతో పాటు అన్ని రికార్డులను ప్రతిరోజూ సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని లక్ష్మీరెడ్డి హెచ్చరించారు. ఈ తనిఖీలలో పాల్గొన్న వారు జిల్లా అధికారులు కె.వి.ఎల్.ఎం. మూర్తి, జిల్లా సరఫరాల అధికారి (డి ఎస్ ఓ ) టి. వెంకటరమణ, డిస్ట్రిక్ట్ మేనేజర్, సివిల్ సప్లైస్ ఎన్. సూర్యలక్ష్మి , ప్రాజెక్టు డైరెక్టర్ (ఐ సీ డి ఎస్ ), జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ ) జి.జి.ఎస్. నాగేశ్వరరావు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ బి. రామచంద్రయ్య, ఫుడ్ సేఫ్టీ అధికారి బి. రవికుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు


NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .